

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా. అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 290 మంగళవారం 20 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar



అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ అజెండా

- స్థానిక సంస్థల్లోనూ కూటమికి జై కొట్టండి
- సీఎం చంద్రబాబు పిలుపు
- ట్రిపుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి మూడు రెట్ల వేగంతో సాగుతుందని హామీ
- అభ్యర్థుల ఎంపికలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 63.6 శాతం స్థానాలు కేటాయింపు
- విద్యావంతులకు, విధ్వంసకారులకు మధ్య జరుగుతున్న పోరు ఈ ఎన్నికలు
- గత ప్రభుత్వ హయాంలోని అరాచకాలపై వీడియోలను ప్రదర్శించిన ముఖ్యమంత్రి
- మేయర్లు, మున్సిపల్ ఛైర్‌పర్సన్లను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానాన్ని తీసుకొచ్చాం



అమరావతి

సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమికి పట్టం కడితే, కేంద్రం, రాష్ట్రం, స్థానిక ప్రభుత్వాల కలయికతో 'ట్రిపుల్ ఇంజన్' వేగంతో అభివృద్ధి పరుగులు పెడుతుం దని ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. ప్రజాస్వామ్య పునాదులను మరింత పటిష్ఠం చేసేలా ఈ ఎన్నికల ఫలితాలు ఉండాలని ఆకాంక్షించారు. సోమవారం అమరావతిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమా వేశం లో ఆయన మాట్లాడారు. స్థానిక ఎన్నికలతో క్షేత్రస్థాయిలో నాయ కత్వం బలపడుతుందని, అందుకే సమర్థవంతమైన నాయకత్వాన్ని ప్రజలకు అందించాలనే లక్ష్యంతో అభ్యర్థుల ఎంపికలో ఎన్నడూ లేనంత కసరత్తు చేస్తున్నామని వివరించారు. - మిగతా3లో



మైదుకూరు పురపాలక ఎన్నిక వాయిదా మళ్లీ నోటిఫికేషన్ ఇస్తాం

- కలెక్టర్ పంపిన నివేదికతో కడప జిల్లా మైదుకూరు మున్సిపాలిటీ ఎన్నికను రద్దు చేస్తున్నట్లు ఎస్ఈసీ తెలిపారు. మళ్లీ ఎప్పుడు ఎన్నికలు నిర్వహించేది త్వరలో తదుపరి నోటిఫికేషన్ ఇస్తాం
- ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నాం

అమరావతి

వైఎస్ఆర్ కడప జిల్లా మైదుకూరులో మున్సిపల్ ఎన్నికలు వాయిదా వేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనీల్ చంద్ర పునేఠా ప్రకటించారు. నామినేషన్ పత్రాలను చించివేసినం దున వాటి పరిశీలన కష్టమని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అక్కడి జిల్లా కలెక్టరు నుంచి వచ్చిన నివేదిక మేరకు మైదుకూరులో - మిగతా3లో

భారత్ ఫ్రాన్స్ కాదు బంగ్లాదేశ్ అంతకన్నా కాదు

- మా డిమాండ్ స్వేచ్ఛాయుత ఎన్నికలే: శశి థరూర్
- పాలన మార్పు కుట్ర ఆరోపణలను కాంగ్రెస్ ఖండించింది
- నిరసనలు, అల్లర్ల మధ్య తేడాను గుర్తించాలన్న కాంగ్రెస్ నేతలు

స్థానిక ఎన్నికల్లో కేంద్ర బలగాలు అవసరం లేదు



- వైఎస్సార్సీపీ పిటిషన్‌ను కొట్టేసిన హైకోర్టు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర బలగాలను మోహరించాలంటూ వైఎస్సార్సీపీ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసింది.

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల వేళ ప్రధాన ప్రతిపక్షం వైఎస్సార్సీపీకి హైకోర్టులో మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర సాయుధ పోలీసు బలగాలను (సీఏపీఎఫ్) మోహరించేలా రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఈసీ) ఆదేశించాలని కోరుతూ వైఎస్సార్సీపీ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసింది. ఎన్నికల బందోబస్తుకు కేంద్ర బలగాలను రప్పించాలని కోరుతూ వైఎస్సా ర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి గతంలో హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన - మిగతా3లో

ఈ వారం దక్షిణాదిలో భారీ వర్షాలు



- దేశంలో అన్ని ప్రాంతాల వాతావరణ పరిస్థితులను ఐఎండీ అంచనా
- ఉత్తర, మధ్య భారతదేశంలో ఈ వారం వాతావరణం పొడిగా ఉంటుంది
- దక్షిణాది రాష్ట్రాల్లో వర్షం పడుతుందని తెలిపింది.
- పశ్చిమ భారతదేశంలో పగటిపూట అధిక ఉష్ణోగ్రతలు, తీర ప్రాంతాల్లో తేమ వాతావరణం



రోడ్డును దున్నేసినందుకు సిగ్గుపడాలి

- పుల్లంపేట మండలంలో కొత్తగా వేసిన రోడ్డును ధ్వంసం చేశారని ఆరోపణ
- వైసీపీ నేతలే ట్రాక్టర్‌తో రోడ్డును తవ్వేశారన్న మంత్రి నారా లోకేశ్
- రూ.4.75 కోట్లతో నిర్మించిన రోడ్డు అని వెల్లడి
- ఇది కక్షపూరిత చర్య అని, ప్రజలపై దాడి అని తీవ్ర ఆగ్రహం
- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, పోలీసులకు విజ్ఞప్తి

అమరావతి

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలో దారుణమైన ఘటన చోటుచేసుకుందని, వైసీపీ నాయకుల కక్షపూరిత చర్యలకు ఇది నిదర్శనమని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ప్రజల కోసం రూ.4.75 కోట్లతో నిర్మించిన తారు రోడ్డును, వేసిన నాలుగు రోజులకే వైసీపీ నేతలు ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. ఈ చర్య దిగ్భ్రాం తికరమని, సిగ్గుచేటని ఆయన అభివర్ణిం చారు. పుల్లంపేట మండలంలోని అనం తసముద్రం, పాపక్కగారిపల్లె గ్రామాల ప్రజల సౌకర్యార్థం - మిగతా3లో


ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం క్షమించరాని నేరం

- రోడ్డు ధ్వంసం చేసిన వారిపై నాన్ బెయిలబుల్ కేసు పెట్టండి.. నష్టాన్ని వారి నుంచే వసూలు చేయండి: పవన్ కల్యాణ్
- తిరుపతి జిల్లాలో కొత్తగా వేసిన రోడ్డును ధ్వంసం చేసిన ఘటన
- వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదుకు పవన్ ఆదేశం
- నష్టాన్ని నిందితుల నుంచే వసూలు చేయాలని అధికారులకు సూచన
- 'పల్లె పండుగ 3.0' కింద వారం క్రితమే రోడ్డు నిర్మాణం



అమరావతి

ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని, వారిని ఏమాత్రం ఉపేక్షించేది లేదని ఏపీ డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరుపతి జిల్లా, పుల్లంపేట మండలం అనంత సముద్రం-పాపక్కగారిపల్లె గ్రామాల మధ్య కొత్తగా నిర్మించిన రోడ్డును వైసీపీ నేత ధ్వంసం చేసిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని, ధ్వంసమైన రోడ్డుకు అయిన ఖర్చును వారి నుంచే - మిగతా3లో



ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు.. శాంతికి తాము సిద్ధమే

- శాంతి ప్రయత్నాలకు క్షిపణులే రష్యా సమాధానమన్న జెలెన్‌స్కీ
- రష్యా దాడికి తాము ఎదురుదాడి చేయాల్సి వస్తోందని వెల్లడి
- మిత్ర దేశాల నుంచి క్షిపణి హెచ్చరికలు అందలేదన్న ఉక్రెయిన్

ఫ్లైదుబాయ్ ఘటన: ప్లంబర్ కథనంపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్



- ఫ్లైదుబాయ్ విమాన ఘటనపై స్పందించిన భారత పైలట్ స్మిత్ మచ్చర్
- విమానాన్ని ప్లంబర్ కాపాడాడన్న ప్రచారాన్ని కెప్టెన్ వివరణ
- ఆ సమయంలో విమానాన్ని కాపాడటంపైనే నా దృష్టి ఉంది
- దాడి తర్వాత ఏం జరిగిందో పూర్తిగా గుర్తులేదని వెల్లడి

అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ అజెండా

-మొదటిపేజీ తరువాయి

పట్టణ స్థానిక ఎన్నికల్లో మాదిరిగానే గ్రామీణ ఎన్నికల్లోనూ ఇదే స్థాయిలో కసరత్తు చేస్తామన్నారు. 'ఆయారాం గయారాం' సంస్కృతికి స్వస్తి పలుకుతూ, మేయర్లు, మున్సిపల్ చైర్‌పర్సన్లను ప్రజలే నేరుగా ఎన్నుకునే విధానాన్ని తీసుకొచ్చామని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో ప్రజాభీష్టానికి ప్రాధాన్యతనిస్తూ, సామాజిక పునరేకీకరణ (సోషల్ రీ-ఇంజనీరింగ్) చేపట్టామని చెప్పారు. ఇందులో భాగంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు 63.6 శాతం స్థానాలు కేటాయించామని, ఒక్క బీసీలకే 35 శాతానికి పైగా సీట్లు ఇచ్చి పెద్దపీట వేశామని వెల్లడించారు. విద్యావంతులు, యువత, మహిళలు, పార్టీకి సేవలందించిన వారికే టికెట్లు ఇచ్చామని, ప్రతి మేయర్ స్థానాన్ని ఒక్కో సామాజిక వర్గానికి కేటాయించామని చంద్రబాబు పేర్కొన్నారు.

చెప్పాం.. చేస్తున్నాం..

2024 సార్వత్రిక ఎన్నికల్లో 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్‌తో కలిసి ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా సామాజిక భద్రత పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని, ఇది అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమమని కొనియాడారు. ఎంతమంది పిల్లలుంటే అంతమందికి 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేస్తున్నామని,



అన్నదాత సుఖీభవ, స్త్రీశక్తి, దీపం-2.0 వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు.

విశాఖ, విజయవాడల్లో సంపూర్ణ హక్కులతో ఇళ్ల పట్టాలు, 'రాజముద్ర'తో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని వివరించారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, డేటా సెంటర్ల నుంచి డిఫెన్స్ ప్రాజెక్టుల వరకు భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. 2029 నాటికి 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, గోదావరి-కావేరి అనుసంధానంతో దక్షిణాది రాష్ట్రాల నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

విద్యావంతులకు, గంజాయి బ్యాచ్‌కు మధ్య పోటీ

ఈ స్థానిక ఎన్నికలు విద్యావంతులకు, గంజాయి బ్యాచ్‌కు మధ్య జరుగుతున్న పోటీ అని చంద్రబాబు అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమమే ఎన్డీఏ అజెండా అయితే, హింసను ప్రేరేపించడమే 'గొడ్డలి పార్టీ' విధానమని విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓడినా ఆ పార్టీకి బుద్ధి రాలేదని, స్థానిక ఎన్నికల్లోనూ విధ్వంసానికే ప్రాధాన్యత ఇస్తోందని మండిపడ్డారు. గొడ్డలి పార్టీ అధ్యక్షుడు తన అవినీతి, అక్రమాల నుంచి రక్షణ పొందేందుకే 'జెన్-జీ' అంటున్నారని, వారిని పావులుగా వాడుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. "గొడ్డలి పార్టీ చేసిన అకృత్యాల నుంచి జెన్-జీ కాపాడాలా?" అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో నాటి అక్రమాలను ప్రశ్నించిన ఎస్ఈసీపైనే ఎదురుదాడి చేసి, ఆయన ప్రాణరక్షణ కోసం కేంద్రాన్ని ఆశ్రయించే దుస్థితి కల్పించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌తో భూములను దోపిడీ చేయాలని చూశారని, ప్రజల ఆస్తులపై నాటి సీఎం తన బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. దేవాలయాలను అపవిత్రం చేసి, కల్తీ ప్రసాదాలు తయారు చేయించారని, ప్రస్తుతం తాము పవిత్ర వాతావరణాన్ని నెలకొల్పుతున్నామని చెప్పారు.చూశారని, ప్రజల ఆస్తులపై నాటి సీఎం తన బొమ్మలు వేసుకున్నారని విమర్శించారు. దేవాలయాలను అపవిత్రం చేసి, కల్తీ ప్రసాదాలు తయారు చేయించారని, ప్రస్తుతం తాము పవిత్ర వాతావరణాన్ని నెలకొల్పుతున్నామని చెప్పారు.

క్షేత్రస్థాయి ముచ్చెమటలు

విజయవాడ : లోకల్ పోల్స్ విషయంలో వైఎస్సార్‌సీపీ మునుపెన్నడూ లేనంత నీరసంగా కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వంపై తాము పెద్ద ఎత్తున పోరాడుతున్నామని రంగుల కలలు కంటున్న వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి, క్షేత్రస్థాయి రాజకీయ వాస్తవాలు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికల రేసులో మేయర్, మున్సిపల్ చైర్మన్ పీఠాలపై కేవలం ఎమ్మెల్యే స్థాయి లేదా అంతకంటే బలమైన ముఖ్యనేతలనే అభ్యర్థులుగా నిలబెట్టాలని జగన్ ప్రణాళికలు రచించారు. కూటమిని ఢీకొట్టేందుకు సీనియర్లు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా ఇంఛార్జీలు అంతా ప్రత్యక్ష బరిలోకి దిగాలని తీవ్ర ఒత్తిడి తెచ్చారు. అయితే ఆయన పిలుపును ఖాతరు చేస్తూ పోటీకి సిద్ధమని ఒక్కరంటే ఒక్క ముఖ్యనేత కూడా ముందుకు రాకపోవడం పార్టీ అగ్రనాయకత్వానికి కోలుకోలేని షాక్ ఇచ్చింది.రాజకీయంగా కీలకమైన ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు కార్పొరేషన్‌లో బరిలో నిలిచేందుకు వైఎస్సార్‌సీపీ నుంచి ఒక్కటంటే ఒక్క ముఖ్యనేత కూడా ముందుకు రాలేదంటే ఆ పార్టీ పరిస్థితి ఎంతలా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. అధికారం పోయాక కూటమి ధాటికి తట్టుకుని నిలబడే ధైర్యం లేక, పోరులో ఓటమి ఖాయమని ముందే తేలిపోవడంతో సీనియర్లంతా చేతులెత్తేశారు. నగరాల్లోనూ, మున్సిపాలిటీల్లోనూ ఆర్థికంగా, రాజకీయంగా అండగా నిలవాల్సిన అగ్రనేతలు కాడిపడేయడంతో, వేరే దారి లేక వైఎస్సార్‌సీపీ ఆఖరి నిమిషంలో ద్వితీయ శ్రేణి నాయకులను, అనామక అభ్యర్థులను ఖరారు చేస్తూ జాబితాలు విడుదల చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.ఇక కనీసం సామాజిక సమీకరణాలైనా కాపాడుకున్నామని చెప్పుకోవడానికి, బీసీలకు, బలహీన వర్గాలకు అవకాశాలు కల్పించామంటూ వైఎస్సార్‌సీపీ నేతలు సరికొత్త కప్పిపుచ్చే రాజకీయం మొదలుపెట్టారు. ప్రధాన నేతలు పోటీ నుంచి తప్పుకోవడంతో ఖాళీ అయిన స్థానాలను భర్తీ చేసేందుకు బలవంతంగా కొంతమంది ద్వితీయ శ్రేణి నేతలకు బి-ఫారాలు పంపిణీ చేస్తున్నారు. కానీ, నామినేషన్ల ఘట్టం ముగిసే వరకు ఈ అభ్యర్థులు నిజంగానే పోటీలో ఉంటారా లేక ఉపసంహరణ బాట పట్టి బరి నుంచి తప్పుకుంటారా అనేది పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ చివరిదాకా బరిలో నిలిచినా, అది కేవలం నామ్‌కే వాస్తే పోరాటమే తప్ప క్షేత్రస్థాయిలో గట్టిగా ప్రచారం చేసే శక్తి గానీ, వనరులుగానీ ఆ ద్వితీయ శ్రేణి నేతలకు లేవు.అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగి, సొంత పార్టీ కేడర్‌ను గానీ, ద్వితీయ శ్రేణి నాయకులను గానీ కనీసం పట్టించుకోని జగన్ రెడ్డి విధానాలే ఇప్పుడు ఆ పార్టీకి శరాఘాతంగా మారాయి. మేయర్, చైర్మన్ సీట్లకే గతిలేక అభ్యర్థుల కోసం వెతుక్కునే దుస్థితి దాపురిస్తే, వార్డు స్థాయిలో డివిజన్లలో కూటమి



అభ్యర్థులను ఎదుర్కొనే ధైర్యం ఎవరికి ఉంటుంది? యుద్ధరంగానికి సైన్యాన్ని నడిపించాల్సిన సేనాధిపతులే పారిపోతుంటే, ద్వితీయ శ్రేణి నేతలను బలిపశువులను చేస్తూ వైఎస్సార్‌సీపీ ఆడుతున్న రాజకీయం ఆ పార్టీకి మరింత ఇబ్బందికరమే.

ఆర్థిక సాయం చేస్తేనే పోటీ అంటున్న భాగ్యలక్ష్మి

ఆంధ్రప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి అనుసరిస్తున్న అస్తవ్యస్త వ్యూహాలు ఆ పార్టీని పాతాళానికి తొక్కేస్తున్నాయి. ముఖ్యంగా కృష్ణా జిల్లా రాజకీయ కేంద్రమైన విజయవాడ నగరపాలక సంస్థ మేయర్ పీఠం కోసం అభ్యర్థుల ఎంపిక ఆయన పలుకుబడి ఎంతటిదో తేల్చేసింది. ప్రధాన నేతలంతా పోటీకి ముఖం చాటేయడంతో చివరికి దిక్కుతోచక మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేరును బలవంతంగా తెరపైకి తెచ్చారు. అయితే నామినేషన్ల పర్వం ముంచుకొస్తున్న తరుణంలో ఆమె చేతులెత్తేయడంతో ఇప్పుడు వైఎస్సార్‌సీపీ పెద్దలకు షాక్ తగిలినట్లయింది. నిజానికి విజయవాడ మేయర్ స్థానానికి రాయన భాగ్యలక్ష్మిని బరిలో దించే ఆలోచనే పార్టీ అధిష్టానానికి లేదు. ఎందుకంటే ఎన్నికల్లో కోట్లు ఖర్చు పెట్టి పోరాడే సత్తా, ఓట్లు రాల్చే బలమైన నాయకత్వం ఆమె వద్ద లేదనే అంచనాతో పెద్దలంతా వేరే పేర్లపై కసరత్తు చేశారు. తొలుత యువనేత దేవినేని అవినాష్‌ను లేదా ఆయన సతీమణిని మేయర్ అభ్యర్థిగా నిలబెట్టాలని తీవ్రంగా ప్రయత్నించారు. ఆ తర్వాత మాజీ మేయర్ కేశినేని శ్వేతను కూడా సంప్రదించి బతిమలాడి చూశారు. అంతిమంగా తానే జగన్ రెడ్డికి స్వయంగా బంధువునంటూ పార్టీలో సర్వస్వం తానేనని చెలామణి అయ్యే దేవినేని గౌతం రెడ్డి? తన కుమార్తెను బరిలో దించాలని పార్టీ నేతలు తీవ్రంగా ఒత్తిడి తెచ్చారు. కానీ ఎవరూ ముందుకు రాలేదు.ఉమ్మడి కృష్ణా జిల్లాలోని వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలందరి గడప తొక్కి, కాళ్లబేరానికి వచ్చి మేయర్ రేసులో నిలబడాలని కోరినా ఒక్కరంటే ఒక్కరు కూడా ముందుకు రాలేదు. అధికారంలో ఉన్నప్పుడు కేడర్‌ను పట్టించుకోకపోవడం, ఇప్పుడు ఎన్నికల్లో కూటమి ప్రభంజనాన్ని తట్టుకుని నిలబడే ధైర్యం లేక అందరూ చేతులెత్తేశారు. నేతలందరూ దండం పెట్టి పారిపోవడంతో చేసేది లేక, చివరికి ఎవరికైతే ఇవ్వకూడద అనుకున్నారో అదే రాయన భాగ్యలక్ష్మిని పార్టీ అగ్రనేతలు బతిమలాడి మరీ అభ్యర్థిగా ప్రకటించారు.అయితే ఈ నాటకీయ పరిణామాల మధ్య రాయన భాగ్యలక్ష్మి అకస్మాత్తుగా ప్లేట్ మార్చి వైఎస్సార్‌సీపీ పెద్దలకు షాక్ ఇచ్చారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి తన వద్ద చిల్లిగవ్వ లేదని, మీరే అన్నీ సర్ది, డబ్బులు ముందుగా ఇస్తేనే తాను నామినేషన్ వేస్తానని తెగేసి చెప్పినట్లు సమాచారం. తనను అభ్యర్థిగా ఖరారు చేసి చేతులు దులుపుకోవాలని చూస్తే కుదరదని, ప్రచార ఖర్చులన్నీ పార్టీయే భరించాలని ఆమె నేతలను డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థులు కరవై దిక్కుతోచని స్థితిలో ఉన్న వైఎస్సార్‌సీపీ అధినాయకత్వానికి, భాగ్యలక్ష్మి చేసిన ఈ డబ్బుల డిమాండ్ మింగుడుపడక విజయవాడ రాజకీయం రంజుగా మారింది. డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థులు కరవై దిక్కుతోచని స్థితిలో ఉన్న వైఎస్సార్‌సీపీ అధినాయకత్వానికి, భాగ్యలక్ష్మి చేసిన ఈ డబ్బుల డిమాండ్ మింగుడుపడక విజయవాడ రాజకీయం రంజుగా మారింది.

టీడీపీలో అసంతృప్తి సెగలు.. చల్లార్చడానికి అధిష్టానం ప్రయత్నాలు

రాజంపేట : ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలలో సీట్ల సర్దుబాటు పై టీడీపీలో అసంతృప్తి వ్యక్తమవుతుంది. మున్సి పల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సీట్ల సర్దుబాటు వ్యవహారం తెలుగుదేశం పార్టీ లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. కూటమి పార్టీలైన జనసేన, బీజేపీలతో సీట్ల పంపకాలు జరుపుతుండటంతో, క్షేత్రస్థాయిలో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల అయితే తమకు పదవులు రావని భావించి ఎమ్మెల్యేలపై వత్తిడి తెస్తున్నారు. తమకు సంబంధం లేదని, సీట్ల సర్దుబాటు అంతా పార్టీ అగ్ర నాయకత్వమే చూసుకుంటుందని ఎమ్మెల్యేలు నచ్చ చెప్పే ప్రయత్నం చేసినా వినడం లేదు. ప్రధానంగా తూర్పు గోదావరి జిల్లాలో కొన్ని చోట్ల పదవులు ఆశించి తమకు రావని భావించిన నేతలు కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి ఒడిగడుతున్నారు. ఎమ్మెల్యేలకు ఇది ఇబ్బందికరంగా మారింది. తమకు సంబంధం లేదని చెబుతున్నప్పటికీ స్థానిక నేతలు మాత్రం వినడం లేదు. రాబోయే స్థానిక ఎన్నికల్లో జనరల్ కేటగిరీకి వచ్చే కీలకమైన మేయర్ పీఠాలను, అలాగే ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని జెడ్పీ ఛైర్మన్ స్థానాలను జనసేనకు కేటాయించే అవకాశం ఉందనే వార్తలతో స్థానిక టీడీపీ నేతలు రగిలిపోతున్నారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన పాత నాయకులను కాదని, కొత్తగా చేరిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారంటూ పలు నియోజకవర్గాల్లో అంతర్గత విభేదాలు భగ్గుమంటున్నాయి. ఉదాహరణకు రాజంపేట, బద్వేల్,



మైలవరం వంటి ప్రాంతాల్లో ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు పదవులు ఎలా ఇస్తారని నేతలు నిలదీస్తున్నారు. పార్టీ అధికారంలో లేనప్పుడు తాము జెండా వదలకుండా కష్టపడి, కేసులకు భయపడకుండా పార్టీ కోసం పనిచేసినా తమను పక్కన పెట్టడమేంటని ప్రశ్నిస్తున్నారు. ఇలా అయితే తాము పార్టీకి చేసిన సేవలకు గుర్తింపు ఎలా దక్కుతుందని నేతలను, ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, స్థానిక అభివృద్ధి పనుల విషయంలో టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య సోషల్ మీడియా వేదికగా తీవ్రమైన 'క్రెడిట్ వార్' నడుస్తోంది. తమ ప్రాధాన్యత తగ్గిపోతోందని 'టీడీపీ తమ్ముళ్లు' బహిరంగంగానే అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంతర్గత అసంతృప్తి పార్టీకి నష్టం చేకూర్చకుండా ఉండేందుకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మరియు అధిష్టానం అలర్ట్ అయ్యింది. నియోజకవర్గాల వారీగా వివాదాలున్న నేతలను పిలిపించి మాట్లాడటంతో పాటు, అసంతృప్తితో ఉన్న నేతలను బుజ్జగించేందుకు ప్రత్యేక భేటీలు నిర్వహిస్తున్నారు. నవంబర్ 15 లోగా గ్రామ స్థాయి నుంచి కమిటీల నియామకం పూర్తి చేయాలని, పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. పదవులు ఇవ్వకుండా తమను ఎన్నాళ్లు వాడుకుంటారంటూ కొందరు సోషల్ మీడియాలో నిలదీస్తున్నారు. కూటమి పొత్తులో భాగంగా సీట్ల సర్దుబాటు పై కొంత రాజీ పడాలని సర్ది చెబుతున్నా నేతలు వినడం లేదట. కొందరయితే తమకు సీటు ఇవ్వకున్నా స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తామని కొందరి నేతల ఆడియో లీకులు పార్టీని షేక్ చేస్తున్నాయి. టీడీపీ లో ఇలా కంట్రోల్ తప్పితే వచ్చే ఎన్నికలలో ఎలా అన్న మధనం ఎమ్మెల్యేల్లోనూ బయలుదేరింది. తమకు పనిచేసిన వారికి పదవులు ఇవ్వకపోతే ఇక తాము ఉన్నది ఎందుకని? కొందరు ఎమ్మెల్యేలను నేరుగా ప్రశ్నిస్తుండటంతో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు సమాధానం చెప్పలేక నోరు వెళ్లబెడుతున్నారని సమాచారం.తమకు పనిచేసిన వారికి పదవులు ఇవ్వకపోతే ఇక తాము ఉన్నది ఎందుకని? కొందరు ఎమ్మెల్యేలను నేరుగా ప్రశ్నిస్తుండటంతో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు సమాధానం చెప్పలేక నోరు వెళ్లబెడుతున్నారని

స్థానిక ఎన్నికల్లో కేంద్ర బలగాలు అవసరం లేదు

-మొదటిపేజీ తరువాయి

సింగిల్ జడ్జి, కేంద్ర బలగాల అవసరం లేదంటూ పిటిషన్‌ను తోసిపుచ్చారు. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టు డివిజన్ బెంచ్‌లో అప్పీల్ దాఖలు చేశారు. తాజాగా ఈ అప్పీల్ పిటిషన్‌పై ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు. రాష్ట్రంలోని సున్నితమైన, అతి సున్నితమైన ప్రాంతాలను ఎన్నికల సంఘం ఇప్పటికే గుర్తించిందని కోర్టుకు తెలిపారు. ఆయా సమస్యాత్మక ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎస్ఈసీ తగిన రీతిలో అదనపు పోలీసు బలగాలను సైతం మోహరించిందని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పుంగనూరు, రాయచోటి ఘటనలపై వివరణ : పుంగనూరు, రాయచోటిలలో జరిగిన కొన్ని ఘటనలను సాకుగా చూపిస్తూ కేంద్ర సాయుధ బలగాలను మోహరించాలని పిటిషనర్ కోరడం సమంజసం కాదని ఏజీ వాదించారు. ఆయా ప్రాంతాల్లో ఓ రాజకీయ పార్టీ నేతకు సంబంధించిన కాన్వాయ్‌లోని వాహనం బారికేడ్లను బద్దలు కొట్టుకుంటూ అతివేగంగా దూసుకెళ్లిందన్నారు. నేరుగా నామినేషన్ కేంద్రం ప్రాంగణంలోకి వెళ్లి పలువురికి గాయాలు కావడానికి కారణమైందని తెలిపారు. ఈ ఘటన వల్లే అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయని న్యాయస్థానానికి వివరించారు.

బెంగాల్‌తో పోలిక సరికాదు

బంగాల్‌లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర సాయుధ బలగాలను మోహరించారని, అదే తరహాలో ఏపీలోనూ కేంద్ర బలగాలను దించాలని పిటిషనర్ కోరడం సరికాదని ఏజీ పేర్కొన్నారు. బెంగాల్‌లో సార్వత్రిక ఎన్నికల అనంతరం విపరీతమైన రాజకీయ హింస చెలరేగిందని, ఆ హింసాకాండలో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో అలాంటి హింసాత్మక పరిస్థితులు ఎక్కడా లేవని స్పష్టం చేశారు. ఈ వాస్తవాలన్నింటినీ పరిశీలించిన తర్వాతే గతంలో సింగిల్ జడ్జి సరైన ఉత్తర్వులు ఇచ్చారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ వాదనలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు డివిజన్ బెంచ్, వైఎస్సార్సీపీ దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ నిర్ణయం తీసుకుంది.

ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం క్షమించరాని నేరం

-మొదటిపేజీ తరువాయి

వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. 'పల్లె పండుగ 3.0' కార్యక్రమంలో భాగంగా వారం రోజుల క్రితమే రూ.4.75 కోట్ల వ్యయంతో ఈ గ్రావెల్ రోడ్డును నిర్మించారు. అయితే, వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి అనే వ్యక్తి, వెంకటసుబ్బారెడ్డి అనే మరో వ్యక్తి సహాయంతో ట్రాక్టర్‌తో రోడ్డును దున్ని సుమారు 100 మీటర్ల మేర ధ్వంసం చేశారు. గ్రామస్థులు అందించిన సమాచారంతో అధికారులు ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సోమవారం ఈ విషయంపై పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. ప్రజల సౌకర్యార్థం ప్రజాధనంతో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం క్షమించరాని నేరమని ఆయన అన్నారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వైసీపీ నేత సుబ్బారెడ్డిపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ధ్వంసం వల్ల కలిగిన నష్టాన్ని అంచనా వేసి, నిందితులపై రెవెన్యూ రికవరీ చట్టాన్ని ప్రయోగించి ఆ మొత్తాన్ని వారి నుంచే రాబట్టాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ దుర్మార్గపు చర్యకు పాల్పడిన వ్యక్తులతో పాటు వారి వెనుక ఉన్న శక్తులను కూడా చట్టం ముందు నిలబెట్టాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. నిందితులను ఈరోజు సాయంత్రంలోగా అరెస్టు చేసి మేజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తామని అధికారులు ఉప డిప్యూటీ సీఎంకు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే వారి వివరాలను ప్రజలందరికీ తెలిసేలా బహిర్గతం చేయాలని కూడా ఈ సమావేశంలో నిర్ణయించారు.

మైదుకూరు పురపాలక ఎన్నిక వాయిదా మళ్లీ నోటిఫికేషన్ ఇస్తాం

-మొదటిపేజీ తరువాయి

మున్సిపల్ ఎన్నికలను వాయిదా వేస్తున్నామని మళ్లీ ఎప్పుడు ఎన్నికలు నిర్వహించేది త్వరలో తదుపరి నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. నామినేషన్ల ఘట్టంలో ఉద్రిక్తతలు, అల్లర్లపై తమకు వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులకు పంపించి వారి నుంచి వివరాలు అడుగుతున్నామని వచ్చిన నివేదికల మేరకు చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎక్కడ ఎవరు అలసత్వం వహించినా తమకు క్షేత్రస్థాయి నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలానే అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్‌లతో ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి తగిన ఆదేశాలు ఇస్తామని ఎస్ఈసీ తెలిపారు.

నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు

నామినేషన్ల దాఖలు సందర్భంగా కొన్ని జిల్లాల్లో తలెత్తిన హింసాత్మక ఘటనలు పోలింగ్ రోజున పునరావృతం కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ఠ చర్యలు తీసుకునేలా ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా అధికారులను ఆదేశించారు. ఇందుకోసం పకడ్బందీగా బందోబస్తు చేపట్టాలని సీఎస్ సాయిప్రసాద్, డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా, శాంతిభద్రతల ఏడీజీ మధుసూదన్‌రెడ్డి, ఐజీ రాజకుమారితో నిర్వహించిన సమీక్షలో ఆదేశించారు.

కొన్ని జిల్లాల్లో తలెత్తిన సమస్యల నేపథ్యంలో రాబోయే ఎన్నికల దశల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని సున్నిత, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తును పునఃసమీక్షించి అవసరమైన చోట అదనపు బలగాలను ఏర్పాటు చేస్తామని డీజీపీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో అలసత్వం వహించకుండా పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేలా జిల్లా అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని సీఎస్ తెలియజేశారు. అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసుకునేలా, ఓటర్లు భయం లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్?ఈసీ స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రోడ్డును దున్నేసినందుకు సిగ్గుపడాలి

-మొదటిపేజీ తరువాయి

ఈ రోడ్డును నిర్మించామని లోకేశ్ తెలిపారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించి రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో గ్రామస్థులు సంతోషంగా ఉన్నారని, కానీ వారి ఆనందాన్ని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని అన్నారు. "ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం



రాజకీయం అనిపించుకోదు. ఇది కచ్చితంగా ప్రజలపై జరిగిన అహంకారపూరిత దాడి. కక్ష సాధింపు చర్యలతో ప్రజాధనాన్ని ఇలా నాశనం చేయడం అత్యంత హేయమైన చర్య" అని లోకేశ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌ను, జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఆయన కోరారు. ధ్వంసమైన రోడ్డును వీలైనంత త్వరగా పునరుద్ధరించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అరాచక చర్యలను ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం నిందితులకు శిక్ష పడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌ను, జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఆయన కోరారు. ధ్వంసమైన రోడ్డును వీలైనంత త్వరగా పునరుద్ధరించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అరాచక చర్యలను ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం నిందితులకు శిక్ష పడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు.

కమల్ అమృత్ వాణి -291



శ్లోకం. ఉపలబ్ధేః సమయే హర్షో నాతిరేకం సమాచరేత్।
అల్పలాభే?పి సంతోషః శ్రేయసే మార్గదర్శకః॥ తాత్పర్యం.
మనకు ఏదైనా విజయం లేదా లాభం లభించినప్పుడు
ఆనందించడం సహజం; కానీ అతిగా
మురిసిపోకూడదు. ప్రతి చిన్న విజయాన్ని గొప్పదిగా
భావించి మన ప్రయాణాన్ని అక్కడితో ఆపివేయకూడదు.
అలాగే ఆశించిన ఫలితం పూర్తిగా రాకపోయినా..
లభించిన మంచిని గుర్తించి ముందుకు సాగాలి.చిన్న
విజయాలు పెద్ద లక్ష్యాలకు మెట్లవుతాయి;చిన్న లోపాలు మెరుగుపడటానికి
సూచనలవుతాయి. విజయాన్ని వినయంతో స్వీకరించి,అనుభవాన్ని అభివృద్ధికి
ఉపయోగించుకునేవారే దీర్ఘకాల ప్రయాణంలో స్థిరమైన ప్రగతిని సాధిస్తారు.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

అధికారుల అండదండలతో విచ్చలవిడిగా కూటమి అక్రమాలు,

-ఎన్నికల వ్యవస్థను ఖూనీ చేశారు
-నామినేషన్ల నిరోధం,వైఎస్ అవినాష్‌రెడ్డిపై కాల్పుల యత్నం దారుణం
-చంద్రబాబు నాయుడు డైవర్షన్ రాజకీయాలు
-వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి ధ్వజం ,
కడప కదిలించే వార్త అక్టోబర్ 19:

రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను అధికార కూటమి పూర్తిగా భ్రష్ట పట్టించిందని,ప్రజాస్వామ్య వ్యవస్థలనే పనికిరాని విధంగా మార్చేశారని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పుంగనూరు నుంచి కడప వరకు అరాచక సంస్కృతిని విస్తరించారని,అధికారుల అండదండలతో విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు.కడపలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సతీష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ?పులివెందులలో రెండో రోజు 18 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయాల్సి ఉండగా అధికార యంత్రాంగం అడ్డంకులు సృష్టించిందని సతీష్ రెడ్డి ఆరోపించారు.స్వయంగా ఎస్పీ మధ్యాహ్నం 1:30 గంటలకు రమ్మని హామీ ఇచ్చి,తీరా అక్కడికి వెళ్లాక అభ్యర్థులను అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. ఈ దౌర్జన్యాలను నిరసిస్తూ వైఎస్సార్సీపీ నేత,ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతుంటే ఎంపీ పై కాల్పులు జరిపే స్థాయికి దిగజారారని ఆవేదన వ్యక్తం చేశారు.రాయచోటిలో గడికోట శ్రీకాంత్ రెడ్డిపై హత్యాయత్నం చేసి,తిరిగి వైఎస్సార్సీపీపైనే తప్పుడు నిందలు మోపడం సిగ్గుచేటన్నారు.శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారి విలువలను రోడ్డున పడేశారని విమర్శించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదేపదే పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ రెండున్నరేళ్లలో ఒక్క మహిళకైనా నెలకు రూ.1,500 ఇచ్చారా? నిరుద్యోగ భృతి ఏమైంది? మీ సూపర్-6 హామీలు ఎక్కడికి పోయాయి?"అని ప్రశ్నించారు.పాలనా వైఫల్యాలను అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికే 24 గంటలూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు,చౌకబారు విమర్శలు చేస్తున్నారని విరుచుకుపడ్డారు. ప్రజల్లోకి జగన్ వెళితే ప్రభంజనం వస్తోందని,ప్రభుత్వం చేసే తప్పుడు విమర్శలను ప్రజలెవరూ నమ్మరని తేల్చిచెప్పారు.రాష్ట్రాన్ని తండ్రీకొడుకులు, నియోజకవర్గాలను కూటమి ఎమ్మెల్యేలు దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. పులివెందుల మెడికల్ కాలేజీ సీట్లను వెనక్కు పంపి స్థానిక యువతకు అన్యాయం చేసిన దుర్మార్గమైన చరిత్ర చంద్రబాబుదని మండిపడ్డారు. అమరావతిలో నిర్మించతలపెట్టిన 40 లక్షల చదరపు అడుగుల సచివాలయం,వందల అంతస్తుల భవనాలు ప్రజా సంక్షేమం కోసం కాదని,కేవలం కమీషన్లు,దోపిడీ కోసమేనని ఆరోపించారు.?కడప జిల్లాలో వైఎస్సార్సీపీని,వైఎస్ జగన్‌ను దెబ్బతీయాలనే కుట్రతోనే ఈ స్థాయి అరాచకాలు సృష్టిస్తున్నారని,ఎన్ని అక్రమాలు చేసినా జగన్‌మోహన్‌రెడ్డికి ఉన్న ప్రజాబలాన్ని ఎవరూ కదల్చలేరని స్పష్టం చేశారు.స్థానిక స్వపరిపాలన హక్కులను కాలరాస్తున్న ఈ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే రోడ్లపైకి ఈడ్చి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరిం చారు.పాలనపై నిజంగా నమ్మకముంటే,దమ్ముంటే అక్రమాలకు స్వస్తి పలికి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరపాలని సవాల్ విసిరారు



వాసవి అమ్మవారిని

దర్శించుకున్న ఎమ్మెల్సీ భూమిరెడ్డి

-ఆర్యవైశ్య ప్రముఖుల ఘన స్వాగతం



వేంపల్లె అక్టోబరు19(కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సోమవారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్సీకి ఆర్యవైశ్య ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మల్లంకి భాస్కర్ రెడ్డి, ఆర్.వి. రమేష్, ఏ.వి. రెడ్డి కృష్ణారెడ్డి, కోనేటి మహేష్, జయకృష్ణారెడ్డి, చైతన్య కుమార్, భాను, పోతిరెడ్డి శివ తదితర ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, స్థానిక నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మహిషాసుర మర్ధిని అలంకరణలో చౌడేశ్వరి

-భక్తిశ్రద్ధలతో విశేష పూజలు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 19



దశరా శరన్నవరాత్రుల మహోత్సవములు సందర్భముగా పులివెందులలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ఆలయంలో సోమవారం మహిషాసుర మర్ధిని అలంకారంలో చౌడేశ్వరీ దేవి దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయాస్తమాన,ఆలయ ప్రధాన అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి వారు ఉదయం ప్రత్యేక అభిషేకములు కుంకుమార్చనలు పూజలు నిర్వహించారు. సాయంత్రము ఆలయ ప్రకారోత్సవము ప్రత్యేకముగా మహిళలచేత నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు రాజేంద్ర ప్రసాద్,ఆలయ అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి వారు మాట్లాడుతూ దశరా ఉత్సవాలు ప్రతి సంవత్సరము అంగరంగ వైభవంగా నిర్వహిస్తాము అని తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు వంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

దేవి శరన్నవరాత్రులలో ఆధ్యాత్మిక శోభ

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 19





సింహాద్రిపురం గ్రామంలో దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాల లో భాగంగా 9 వ రోజు సోమ వారం అమ్మవారు ఆలయాలలో శ్రీ మహిషాసుర మర్దిని రూపం లో భక్తులను కనువిందు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా,శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారు శ్రీకృష్ణావతారం చంద్ర ప్రభ వాహన పల్లకి సేవలో మాడ వీధుల్లోవిహరించారు. బైపాస్ రోడ్డు పాతూరు చౌడేశ్వరి దేవీఆలయాలు గ్రామ దేవత పెద్దమ్మ తల్లి ఆలయం మహిళామండలి వీధి పెద్దమ్మ తల్లి సినిమా థియేటర్ కనకదుర్గమ్మఆలయాల లో అమ్మవారు మహిషాసుర మర్దిని దేవీ రూపంలో భక్తులను కనువిందు చేశారు.మంగళవారం విజయ దశమి సందర్భంగా శ్రీవారి ఆలయం వద్ద ఉదయం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అనంతరం 11 గం లకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం సాయింత్రం 4 గం కు స్వామి వారు రథం పై గ్రామోత్సవం శివశంకర్ బృందం బ్యాండ్ మేళాలు మహిళా కోలాట ప్రదర్శనం జరగ నున్నదన్నారు. ఆయా కార్యక్రమంలో భక్తులుఅధిక సంఖ్య లో పాల్గొని అమ్మవారు స్వామి వారు కృపకు పాత్రులు కావాలని ఆయా ఆలయాల నిర్వాహకులు పిలుపునిచ్చారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

పరమేశ్వరుని విశేష పూజలు మంగళహారతులు

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 19



పులివెందుల పట్టణ లోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధిగాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్క రించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వరుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుం డి స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శతనామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం మహా మంగళ హారతులు తదితర పూజా కైకర్యాల అనంతరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనం గా నిర్వహించడం జరు గుతోందని అన్నారు. సోమవారం దేవి శరన్నవరాత్రులను పురస్కరిం చుకొని ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని వరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరిగిందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వా హకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, భక్తులు, ఎండోమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై సనగ విత్తనాలు అందకపోవడంపై రైతులు ఆవేదన

- రైతులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం స్పందించాలి!

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 19

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఉలిమెల్ల ప్రాంత రైతులకు సబ్సిడీపై సనగ విత్తనాలు అందకపోవడంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విత్తనాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యవసాయంపైనే ఆధారపడి జీవించే రైతులకు సరైన సమయంలో నాణ్యమైన విత్తనాలు అందించడం ప్రభుత్వంతో పాటు వ్యవసాయ శాఖ బాధ్యత. సబ్సిడీ విత్తనాలు అందుబాటులో ఉన్నప్పుడు అర్హులైన రైతులందరికీ సమాన అవకాశం కల్పించాలి. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో రైతులకు అవకాశం ఎందుకు కల్పించలేదో సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



నన్ను నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎంత దూరమైనా వెళ్తాం

-పులివెందుల ప్రశాంతత కోసం అందరూ సహకరించాలి
-మీరు సృష్టించిన సంస్కృతికి ప్రతిరూపమే నేటి చర్యలు
-వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై
ఆగ్రహం బీటెక్ రవి
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 19

ంస్థానిక సంస్థల ఎన్నికలలో మా కార్యకర్తల కోసం మేము ఎంత దూరమైనా వెళ్తామని, పులివెందుల ప్రశాంతత కోసం ప్రజలందరూ సహకరించాలని, గతంలో వైకాపా సృష్టించిన సంస్కృతికి ప్రతిరూపమే నేటి చర్యలని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పులివెందుల టీడీపీ ఇన్‌చార్జ్ బీటెక్ రవి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైఎస్సార్ ఆడిటోరియంలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కార్యకర్తల సమావేశంలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. మేము అధికారంలోకి వస్తే ఏకగ్రీవమైన సర్పంచులు, ఎంపీటీసీలతో బలవంతంగా రాజీనామాలు చేయిస్తాం అని ఎంపీ బహిరంగంగా మాట్లాడటం ఆయన అవివేకానికి నిదర్శనమని, అధికారంలో లేనప్పుడే ఇలాంటి చట్టవిరుద్ధ బెదిరింపులకు దిగుతున్నారంటే వీరి అహంకారం ఏ స్థాయికి చేరిందో ప్రజలు గమనిస్తున్నారని, ?గత ఐదేళ్ల వైసీపీ పాలనలో సాగిన దౌర్జన్యాలను గుర్తుచేస్తూ సింహాద్రిపురం ఎంపీడీవో ఆఫీస్ వద్ద శంకర్ రెడ్డి అరాచకాలు,తొండూరు మండలం ఇనగనూరులో నామినేషన్ వేయకుండా అడ్డుకున్న ఘటనలు, వేంపల్లెలో టీడీపీ అభ్యర్థుల సంతకాలు ఫోర్జరీ చేసి దొంగ విత్‌డ్రా చేయించిన వైనం ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టం చేశారు.మహాభారతంలో అశ్వత్థామ ప్రయోగించిన అస్త్రం తిరిగి అతనికే శాపమైనట్లు,వైసీపీ నాయకులు నాటిన హింసా సంస్కృతి ఇప్పుడు వారికే తిరగబడుతోందని హెచ్చరించారు.?వైసీపీ నాయకులు స్వార్థ ప్రయోజనాల కోసం అమాయక కార్యకర్తలను రెచ్చగొట్టి పోలీసులపై రాళ్ళు వేయించి,టియర్ గ్యాస్ ప్రయోగాలు,ఫైరింగ్ స్థాయికి పరిస్థితులను దిగజార్చారని ఆరోపించారు.చివరికి సుమారు 560 మందిపై 307 హత్యాయత్నం కేసులు పెట్టించి వారి భవిష్యత్తును బలివశువులుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ?పులివెందులలో శాంతిభద్రతలను కాపాడటమే తమ తొలి ప్రాధాన్యమని,పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని బీటెక్ రవి స్పష్టం చేశారు.పోలీసులపై దాడులకు పాల్పడిన వారిపై, శాంతియుత వాతావరణాన్ని చెడగొట్టేందుకు ప్రయత్నిస్తున్న ఎంపీ అవినాష్ రెడ్డి,దుశ్యంత్ రెడ్డి తదితరులపై చట్టవరంగా కఠిన చర్యలు తీసుకుని అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



శిల్పారామంలో ఘనంగా దసరా సంబరాలు





-రెండో రోజు మహార్నవమి సాంస్కృతిక కార్యక్రమాలు విజయవంతం

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 19

పులివెందుల శిల్పారామంలో 18.10.2026 నుండి 20.10.2026 వరకు నిర్వహిస్తున్న దసరా సంబరాల్లో భాగంగా, సోమవారం 19.10.2026న మహార్నవమి సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకర్షణీయంగా, ఆకట్టుకున్నాయి, ఈ సందర్భంగా యువరాజా డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో, గురువు కిషోర్ నేతృత్వంలో గురిజాల అప్పస్వామి కోలాటం బృందం అద్భుతమైన కోలాట ప్రదర్శనతో ప్రేక్షకులను అలరించింది. అమ్మ భవాని, బుజ్జి బుజ్జి గణపయ్య బొజ్జ గణపయ్య, రఘుకుల తిలక రారా, నిను ఏ తీరున ముద్దులాడెదరో, మల్లెపూల పలికి బంగారు పలికి, గురిజాల గట్టు మీద ధనియాలు దంచుతుంటే, బావా నువ్వు బామనేనెను, రెడ్ రెడ్ బగ్గీ రెడ్ తదితర పాటలకు సంప్రదాయ కోలాట నృత్యాలను ఎంతో ఉత్సాహంగా, నైపుణ్యంతో ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు తెలుగు సంప్రదాయ కళలను, జానపద నృత్యాలను ప్రోత్సహించడంతో పాటు దసరా పండుగ వాతావరణానికి మరింత శోభను చేకూర్చాయి. కళాకారుల ప్రదర్శన ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపింది. ఈ సాంస్కృతిక కార్యక్రమానికి ఉమా ట్రేడర్స్ -- భావన డయా బెస్ట్ రైస్, పులివెందుల వారు స్పాన్సర్‌గా సహకరించారు. ఈ కార్యక్రమానికి యాంకర్ గా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు వ్యవహరించారు. ఈ కార్యక్రమాలను శిల్పారామం పులివెందుల పరిపాలన అధికారి బి. సుధాకర్, ఫీల్డ్ సూపర్వైజర్ ఎం. ఇస్మాయిల్ సాహెబ్, బి. సుబ్బారావు, కిషోర్ మరియు ఇతర సిబ్బంది వర్యవేక్షణలో నిర్వహించారు.

ఆధ్యాత్మిక శోభతో అమ్మవారి ఆలయాలు

-విభిన్న రూపాల్లో భక్తులకు కనువిందు చేస్తున్న వాసవి అమ్మవారు
-గజలక్ష్మి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు
పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 19

పులివెందుల పట్టణ ఆర్యవైశ్యుల కొంగుబంగారం వాసవి అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతుండగా ఆధ్యాత్మిక శోభతో అమ్మవారి ఆలయాలు విరుజిల్లుతున్నాయి. దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని తొమ్మిదవ రోజు గజలక్ష్మి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులపాలిటీ కల్పవల్లిగా చల్లని తల్లిగా నవరాత్రుల్లో ప్రతిరోజు విభిన్న రూపాల్లో భక్తులకు కనువిందు చేస్తుండగా సోమవారం అమ్మవారి శాలలో ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ శర్మ మరియు ఓలమయ్య ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు మరియు ఉభయదారుల పర్యవేక్షణలో ఉదయం అభిషేకం మహా మంగళహారతి అనంతరం ఉభేదారులచే ధన్వంతరి హోమం, చండీ హోమం ఇతర విశేష పూజలు కొనసాగాయి. అనంతరం సాయంకాల సమయాన వాసవి అమ్మవారు ప్రత్యేక వేదికలో గజలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తమ ముక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ దసరా ఉత్సవాలను పురస్కరించుకొని వాసవి అమ్మవారు వివిధ అలంకారంలో దర్శనమిచ్చునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆశించారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయగా శ్రీ చిలుకూరు పట్టాభిరామయ్య శ్రేష్టి కుటుంబ సభ్యులచే అన్నప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు మరియు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.



ఇప్పట్లలో వైసీపీ నేతలపై టిడిపి నేతల దాడి





-నిందితులపై నామమాత్రపు చర్యల కారణంగా
ఇలాంటివి పురావతమవుతున్నాయి
-ఎంపీ అవినాష్ రెడ్డి ఆగ్రహం

పులివెందుల అర్బన్ కదిలించే వార్త అక్టోబర్ 19:

పులివెందుల నియోజకవర్గంలో లింగాల మండలం ఇప్పట్ల గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై టిడిపి నేతలు దాడికి సంబంధించి జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి రూరల్ సీఐ శాంతి లాల్ కి ఫిర్యాదు చేశారు. వీటిలో భాగంగా వైకాపా నేతలు మరియు బాధితులతో కలిసి రూరల్ కి సంఘటన వివరాలను తెలియజేస్తూ స్థానిక ఎంపీటీసీ అభ్యర్థిత్వ ప్రతిపాదనలో ముందుకొచ్చిన వైఎస్సార్సీపీ నేత వెంకట్రామిరెడ్డి తన పొలంలో పనులు చేసుకుంటుండగా టీడీపీకి చెందిన పలువురు వ్యక్తులు ఒక్కసారిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని అంతేకాకుండా,గ్రామానికి చెందిన రామచంద్ర అనే వ్యక్తి వాహనం అద్దాలు ధ్వంసం చేయడంతో పాటు,సుమారు 76 ఏళ్ల వయసున్న వృద్ధుడు సూర్యనారాయణరెడ్డిపై కూడా రాడ్లు,ఈతబల్లలతో విచక్షణారహితంగా దాడి చేసి రక్తగాయాలు చేశారని బాధిత వర్గాలు తెలిపాయి.దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితులతో కలిసి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పులివెందుల రూలర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.నిందితులపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కఠిన సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి,వారిని వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని పోలీసు అధికారులను డిమాండ్ చేశారు.?ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ,నియోజకవర్గంలో ఇటీవల కాలంలో వరుసగా దాడులు జరుగుతున్నా పోలీసులు నామమాత్రపు బెయిలబుల్ కేసులు పెట్టి వదిలేయడం వల్లే ఇలాంటి అరాచకాలు పునరావృతమవుతున్నాయని మండిపడ్డారు.76 ఏళ్ల వృద్ధుడిపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమని,దీనికి బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు.?బాధితులకు తక్షణమే ఆసుపత్రిలో చికిత్స అందించాలని వారి స్టేట్‌మెంట్ రికార్డు చేసి సమగ్ర దర్యాప్తు జరిపి నిందితులపై గట్టి చర్యలు తీసుకుంటామని సంబంధిత పోలీసు అధికారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు జగన్మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధర్మంపై ధర్మం జయకేతనం)ప్రజల జీవితాల్లో విజయదశమి కొత్త వెలుగులు నింపాలి

-ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 19

చెడుపై మంచి, దుష్టశక్తులపై దైవశక్తి, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి విజయదశమి పర్వదినం ప్రతీకగా నిలుస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.శక్తి స్వరూపిణి దుర్గాదేవి మహిషాసురుడిపై సాధించిన మహావిజయాన్ని స్మరించుకునే విజయదశమి వండుగ ప్రతి ఒక్కరిలో ధైర్యం, ఆత్మవిశ్వాసం, పట్టుదల, విజయ సంకల్పాన్ని పెంపొందిస్తుందని అన్నారు. దుష్టశక్తుల సంహారం ద్వారా లోకానికి ధర్మ విజయాన్ని చాటిన ఆదిపరాశక్తి గాథ నేటి సమాజానికి సైతం గొప్ప స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు.చెడుపై మంచి సాధించిన విజయదశమి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. భక్తి, విశ్వాసం, ఐక్యతతో పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ప్రజలను కోరారు. సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు జలకళను సంతరించుకోవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతుల కష్టానికి తగిన ఫలితం లభించి ప్రతి రైతు కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. విజయదశమి ప్రతి ఇంటా ఆనందాన్ని, ప్రతి కుటుంబంలో శాంతి సౌభాగ్యాలను నింపాలని, ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, ఆశయాలు, విజయాలకు నాంది పలకాలని శ్రీకాంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, విజయాలు చేకూరాలని కోరుకుంటూ విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.



స్థానిక సంస్థల ఎన్నికల వేళా పోలీసుల ఫుట్ పెట్రోలింగ్

-గొడవలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కుని భవిష్యత్తు నాశనం చేసుకోవవద్దు
-ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి
-శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు

పులివెందుల క్రైమ్ కదిలించే వార్త అక్టోబర్ 19

జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పులివెందుల పట్టణంలో సోమవారం సాయంత్రం పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు., పులివెందుల మున్సిపల్ కార్యాలయం నుంచి వూలంగళ్ళ, జంక్షన్ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రతపై భరోసా కల్పించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని పోలీసులు సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. గొడవలకు పాల్పడి కేసుల్లో ఇరుక్కుని భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో పులివెందుల అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజు, పులివెందుల రూరల్ సి.ఐ శాంతిలాల్, వేంపల్లి సి.ఐ నరసింహులు మరియు పులివెందుల సబ్ డివిజన్ లోని ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.



గెలుపే లక్ష్యంగా తిరుపతి కూటమి నేతల ఎన్నికల సన్నాహక భేటీ

-భేటీలో పాల్గొన్న తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 19 అక్టోబర్

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో కూటమి నాయకుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కూటమి పార్టీల ముఖ్య నేతలు పాల్గొని ఎన్నికల ప్రచారం, క్షేత్రస్థాయి సమన్వయం పై సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరువతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరై ఎన్నికల సంసిద్ధత పై దిశానిర్దేశం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి అందించిన చారిత్రాత్మక విజయాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కొనసాగించాలని, తిరుపతి నగర అభివృద్ధికి కూటమి అభ్యర్థుల గెలుపు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు వనబాక లక్ష్మి తిరువతి పార్లమెంట్ స్థానిక ఎన్నికల అబ్జర్వర్ నుకసాని బాలాజీ తిరువతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు తిరుపతి మేయర్ అభ్యర్థి జేబీ శ్రీనివాస్ , టీటీడీ బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలానంద్ బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామాంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ కూటమి పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

-స్థానిక ఎన్నికల్లో గెలుపు బలం కాదు.. వాపు మాత్రమే
-వైకాపాకు పట్టిన గతే కూటమికి పడుతుంది: డాక్టర్ తులసిరెడ్డి

వేంపల్లె అక్టోబరు 19 (కదిలించే వార్త):

రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి పాలనలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో గెలుపును బలంగా భావించకూడదని, అది వాపు మాత్రమేనని వ్యాఖ్యానించారు. ఇదే విధానం కొనసాగితే 2029 సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాకు ఎదురైన పరిస్థితినే టీడీపీ కూటమి కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.2021లో వైకాపా అధికారంలో ఉన్న సమయంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార దుర్వినియోగం, పోలీసుల జోక్యం, అక్రమాలు, అవకతవకలు చోటుచేసుకున్నాయని తులసిరెడ్డి ఆరోపించారు. ఆ ఎన్నికల్లో వైకాపా 13 మున్సిపల్ కార్పొరేషన్లలోనూ, 59 పురపాలక సంఘాల్లో 57 చోట్ల, 28 నగర పంచాయతీల్లో 27 చోట్ల విజయం సాధించిందని గుర్తుచేశారు. మొత్తం 100 పట్టణ స్థానిక సంస్థల్లో 97 స్థానాలను కైవసం చేసుకుందని పేర్కొన్నారు. అలాగే 13 జిల్లా పరిషత్తులను గెలుచుకోవడంతోపాటు 660 జెడ్పీటీసీ స్థానాల్లో 505 స్థానాలను దక్కించుకుందని తెలిపారు.ఆ ఫలితాలతో రాష్ట్రంలో తమకు తిరుగులేదని భావించిన వైకాపా నాయకులకు 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు గుణపాఠం నేర్పాయని తులసిరెడ్డి అన్నారు. 151 అసెంబ్లీ స్థానాల నుంచి వైకాపా బలం 11 స్థానాలకు పడిపోయిందని పేర్కొంటూ, స్థానిక ఎన్నికల్లో సాధించిన విజయాలే శాశ్వత ప్రజాదరణకు నిదర్శనం కాదని వ్యాఖ్యానించారు.గతంలో వైకాపా అనుసరించిన వద్ధతులనే ప్రస్తుతం టీడీపీ కూటమి పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరిస్తోందని ఆయన ఆరోపించారు. పోలీసుల జోక్యం పెరిగిందని, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఈ పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ, గ్రామపంచాయతీ ఎన్నికలనైనా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి, కూటమి ప్రభుత్వానికి తులసిరెడ్డి సూచించారు.2021కి ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్, ఎన్టీఆర్, చంద్రబాబు పాలనల్లో పలుమార్లు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయని, అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా సాగాయని ఆయన పేర్కొన్నారు. గతంలో ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నికలు నిర్వహించిన చంద్రబాబు ప్రస్తుతం అప్రజాస్వామిక విధానాలకు పాల్పడుతున్నారని ఆరోపించడం దురదృష్టకరమన్నారు. గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలను గౌరవించాలని తులసిరెడ్డి హితవు పలికారు.



దసరా సంబరాలు లో భాగం గా శిల్పారామం



తిరుపతి రూరల్ కదిలించే వార్త 19 అక్టోబర్

తిరుపతి లో సాయంత్రం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఇందులో పాల్గొన్న కళాకారులు మరియు అంశాలు వివరాలు గురువు నాగరత్న రెడ్డి. భరతనాట్యంలో ఎం.ఏ. హైదరాబాద్ విశ్వవిద్యాలయం శిల్పారామం పాల్గొనేవారి జాబితా: భరతనాట్యం శ్రీ వింధ్య బండారు. జాష్మిత లక్ష్మి మద్దిని. నిపేక్ష రెడ్డి వైష్ణవి బండారు. తీక్షిత మద్దిని. యశ్విక సాయి . తన్విక. గణేశస్తుతి పుష్పాంజలి రామ భజన విష్ణుస్తుతి జయశ్రీపై కుంభ ముకుంద. భాగ్యాధ లక్ష్మీ నారాయణ మంత్రం. వెట్టి వలపు కోలాటం ఈ కార్యక్రమం లో ఖాదర్ వల్లి,వరిపాలన అధికారి శిల్పారామం రాధ కృష్ణ, వెంకటేశ్వర రెడ్డి , మరియు శిల్పారామం సిబ్బంది పాల్గొన్నారు

పాత్రికేయులను సన్మానించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 19

పులివెందుల పట్టణ పరిధిలో విజయదశమి వేడుకలను పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శ్రీనివాసులు పలువురు పాత్రికేయులను సన్మానించి అమ్మవారి ఆశీస్సులను అందజేశారు. ఆర్యవైశ్యుల కొంగుబంగారం వాసవి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు పట్టణ పరిధిలో అంగరంగ వైభవంగా కొనసాగుతుండగా వది రోజులపాటు అమ్మవారి విశేష పూజలను మరియు అలంకారాలను వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు చేరవేస్తూ ప్రచారం కల్పిస్తున్న పాత్రికేయుల శ్రమను గుర్తిస్తూ వారిని ప్రత్యేకంగా ఆహ్వానించి కుటుంబ సభ్యులకు విశేష పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను అందించారు. ఈ సందర్భంగా పాత్రికేయులకు ప్రాధాన్యతరుస్తూ ప్రత్యేక ఆహ్వానం పలికినటువంటి ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు శ్రీనివాసులు కి పాత్రికేయుడు మురళి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అనుబంధ సంస్థ సభ్యులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికలు-98 వార్డు నామినేషన్లు,

-5 చైర్‌పర్సన్ నామినేషన్లు చెల్లుబాటు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 19



పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ప్రక్రియ సోమవారం ముగిసింది.పట్టణ స్థానిక సంస్థల రెండో సాధారణ ఎన్నికల్లో భాగంగా అధికారులు నిర్వహించిన స్క్రూటినీ అనంతరం మొత్తం 98 వార్డు సభ్యుల నామినేషన్లు,5 చైర్‌పర్సన్ నామినేషన్లు చెల్లుబాటైనట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు.

-40 వార్డుల్లో 98 నామినేషన్లు ఖరారు

?పులివెందుల మున్సిపాలిటీ వరిధిలోని మొత్తం 40 వార్డులకు సంబంధించి 105 నామినేషన్లు దాఖలయ్యాయి.క్షుణ్ణంగా వరిశీలించిన అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న 7 నామినేషన్లను తిరస్కరించారు.మిగిలిన 98 నామినేషన్లు చెల్లుబాటైనట్లు వెల్లడించారు.?పార్టీల వారీగా చెల్లుబాటైన వార్డు నామినేషన్లు ?తెలుగుదేశం పార్టీ 68,?వైఎస్సార్‌సీపీ 25,?భారతీయ జనతా పార్టీ 3,

-జనసేన పార్టీ1,స్వతంత్రులు1,?

చైర్‌పర్సన్ పదవికి 5 నామినేషన్లు ఆమోదం ?పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానానికి దాఖలైన అన్ని నామినేషన్లు పరిశీలనలో ఆమోదం పొందాయి.ఈ పదవికి వచ్చిన 5 నామినేషన్లలో ఏ ఒక్కటీ తిరస్కరణకు గురికాలేదని అధికారులు స్పష్టం చేశారు.చైర్‌పర్సన్ నామినేషన్ల వివరాలు ?వైఎస్సార్‌సీపీ 4,?తెలుగుదేశం పార్టీ 1 ?నామినేషన్ల ప్రక్రియ పూర్తవడంతో పులివెందుల మున్సిపాలిటీలో ప్రధాన పార్టీల మధ్య ఎన్నికల వాతావరణం వేడెక్కింది.40 వార్డులతో పాటు చైర్‌పర్సన్ పీఠాన్ని దక్కించుకునేందుకు టీడీపీ, వైఎస్సార్‌సీపీల మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

వేంపల్లెలో శ్రీ భువనేశ్వరి దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత

-వైభవంగా ప్రత్యేక పూజలు.. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డికి సత్కారం



వేంపల్లె అక్టోబరు 19 (కదిలించే వార్త):



వేంపల్లె పట్టణంలోని శ్రీ వాసవి కన్యకావరమేశ్వరి దేవస్థానంలో నిర్వహిస్తున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ వాసవి మాత శ్రీ భువనేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, చండీహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు .ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేదమంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి స్నపన తిరుమంజనం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి ఉత్సవమూర్తిని శ్రీ భువనేశ్వరి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ దంపతులు శాస్త్రోక్తంగా చండీహోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. దుర్గాష్టమి సందర్భంగా దున్నపోతు బొమ్మను నరికే హక్కు కోసం నిర్వహించిన వేలంపాటలో దొంతు మధు రూ.52 వేలతో హక్కును దక్కించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ ఆయనను దుశ్శాలువతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం, అవోపా, మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీసత్యసాయి జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు సర్వసన్నద్ధం

-ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

-ప్రశాంత, పారదర్శక వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు పటిష్ట చర్యలు

-స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు పి. అరుణ్ బాబు, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్





పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

శ్రీసత్యసాయి జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ సాధారణ ఎన్నికలు--2026ను ప్రశాంతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు పి. అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేస్తూ, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆదివారం పుట్టపర్తిలోని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ సాధారణ ఎన్నికలు--2026 నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు పి. అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ పి. అరుణ్ బాబు, అనంతపురం జిల్లా అటవీ శాఖాధికారి డి. రవీంద్రనాథ్ రెడ్డి (ఐఎఫ్ఎస్) తదితరులు పాల్గొని ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు.

-ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ప్రత్యేక దృష్టి

ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని పరిశీలకులు సూచించారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఎన్నికల ప్రక్రియను ప్రభావితం చేసే అంశాలపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు.

-పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి

జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన భద్రత కల్పించాలన్నారు.

-ఎన్నికల సిబ్బందికి శిక్షణ, ఏర్పాట్లు పూర్తి చేయాలి


ఎన్నికల విధులకు నియమితులైన ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర ఎన్నికల సిబ్బందికి సమగ్ర శిక్షణ అందించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామగ్రి పంపిణీ, రవాణా, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

-శాఖల మధ్య సమన్వయంతో ఎన్నికలు విజయవంతం చేయాలి

జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా, ప్రతి దశలో నిబంధనలను పాటిస్తూ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు ఎస్ పి అంకిత సురన,డిఆర్ఓ కొండయ్య, జెడ్పీ సీఈఓ వెంకట సుబ్బయ్య,డిపిఓ వెంకట రత్నం,డిడబ్ల్యుఎంఏ పిడి విజయ్ ప్రసాద్,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లాలో ఎన్నికల వేళ... సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల ప్రత్యేక గ్రామసభలు

-ప్రశాంత వాతావరణంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణే ధ్యేయంలి



అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

త్వరలో జరుగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అనంతపురం జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈఈ నేపథ్యంలోనే ఎస్పీ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గుర్తించిన సమస్యాత్మక మరియు అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో సోమవారం ప్రత్యేక గ్రామసభలను నిర్వహించారు. ఈ సభల్లో స్థానిక పోలీసు అధికారులు, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.

-శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు:

గ్రామసభల్లో పోలీసు అధికారులు మాట్లాడుతూ ఎన్నికల వేళ శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. “ఎన్నికల సమయంలో ఎవరైనా సరే అల్లర్లు, గొడవలకు దిగితే సహించేది లేదు. పాత కక్షలను మనస్సులో పెట్టుకుని శాంతికి విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు ఉంటాయి. అవసరమైతే రౌడీషీట్లు తెరవడానికి కూడా వెనుకాడబోం” అని హెచ్చరించారు.

- ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు:

ఎన్నికల సంఘం (ECI) జారీ చేసిన కోడ్‌ను ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. అనుమతులు లేని ప్రచారాలు: ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, మైకుల వినియోగం, ప్రచారాలు నిర్వహించకూడదు. ప్రలోభాలకు చెక్: ఓటర్లను ప్రభావితం చేసేందుకు మద్యం, నగదు లేదా ఇతర బహుమతులు పంపిణీ చేస్తే కఠిన శిక్షలు తప్పవు. సోషల్ మీడియా నిఘా: సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు, ఫేక్ న్యూస్ మరియు ప్రజల మధ్య చిచ్చుపెట్టే లేదా భావోద్వేగాలను రెచ్చగొట్టే పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ంగ్రామాల్లో ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా, అక్రమంగా మద్యం లేదా డబ్బు పంపిణీ జరుగుతున్నట్లు సమాచారం అందినా వెంటనే డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు, వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో నిబంధనలను పక్కాగా అమలు చేయాలి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా.ఎస్. వెంకటేశ్వర్

-నామినేషన్ల స్వీకరణ, పరిశీలనలో అప్రమత్తంగా వ్యవహరించాలిజాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు

-తిరుపతి కలెక్టరేట్ కదిలించే వార్త 19 అక్టోబర్





తిరుపతిలో జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలు--2026లో భాగంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి, విధులను బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సూచించారు. సోమవారం తిరుపతి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు,జిల్లా జెడ్పీ సీఈఓ శోభన్ బాబు లతో కలసి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన నిబంధనల పుస్తకాన్ని పూర్తిగా, శ్రద్ధగా చదివి, అందులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, తిరస్కరణ వంటి అంశాల్లో నిబంధనలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి సందేహాలు తలెత్తినా ఉన్నతాధికారులను సంప్రదించి స్పష్టత పొందాలని, నిబంధనలపై అవగాహన లేకుండా నిర్ణయాలు తీసుకోరాదని సూచించారు. తమ వరిధిలో శాంతిభద్రతల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నామినేషన్ల స్వీకరణతో పాటు ఎన్నికల ప్రక్రియలోని ముఖ్యమైన ఘట్టాలను నిబంధనల ప్రకారం వీడియో గ్రాఫీ చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియలను నిర్దేశిత నిబంధనలు, గడువులకు అనుగుణంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నామినేషన్ పత్రాల స్వీకరణ, రిజర్వుడ్ స్థానాల అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన, ఫారమ్-బి సమర్పణ, అఫిడవిట్లు, డిపాజిట్లు, ఓటరు అర్హతల పరిశీలనలో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. నామినేషన్ కేంద్రంలో అభ్యర్థి, ప్రతిపాదకుడు, మరో వ్యక్తికి మాత్రమే అనుమతి ఉండే నిబంధనను పాటించాలని, రిజర్వుడ్ స్థానాల అభ్యర్థుల కుల ధృవీకరణ పత్రాలు, డిక్లరేషన్లను నిబంధనల ప్రకారం వరిశీలించాలని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల అభ్యర్థులు ఫారమ్-బి ని నిర్దేశిత గడువులోపు సమర్పించేలా చూడాలని, నామినేషన్ల పరిశీలన రోజున సాయంత్రం 5 గంటలలోపు సమర్పణకు సంబంధించిన నిబంధనలను అనుసరించాలని సూచించారు. నామినేషన్ పత్రాలపై వరుస సంఖ్య, తేదీ, సమయం నమోదు చేసి రసీదు ఇవ్వాలని, అనుబంధ పత్రాలను చెక్‌లిస్ట్‌తో పరిశీలించి రికార్డులను క్రమబద్ధంగా భద్రపరచాలని తెలిపారు. అఫిడవిట్లలో అన్ని వివరాలు నమోదు చేయించడం, క్రిమినల్ కేసులు, ఆస్తులు, అప్పుల వివరాలు పరిశీలించడం, నిర్దేశిత సెక్యూరిటీ డిపాజిట్ చెల్లింపును నిర్ధారించడం అవసరమన్నారు. అభ్యర్థి, ప్రతిపాదకుల ఓటరు అర్హతలను సంబంధిత ఎంపీటీసీ, జెడ్పీటీసీ నియోజకవర్గాల నిబంధనల ప్రకారం పరిశీలించాలని, చిన్నపాటి అక్షర లేదా ముద్రణ దోషాల కారణంగా నామినేషన్లను తిరస్కరించకుండా నిబంధనల మేరకు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల విషయంలో పోటీ, ఉపసంహరణకు సంబంధించిన నిబంధనలను స్పష్టంగా పాటించాలని తెలిపారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిబంధనల అమలు, రికార్డుల నిర్వహణకు ప్రాధాన్యతనిస్తూ అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, నామినేషన్ల స్వీకరణ నుంచి ఉపసంహరణ వరకు ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

అశ్వవాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్పస్వామి దివ్య కటాక్షం

-కలిదోషాల నివారణ.. ధర్మరక్షణకు కల్కి అవతార సందేశం

-భక్తజనుల భజనలు, కోలాటాలు.. కర్పూర హారతులతో ఆధ్యాత్మిక వైభవం

తిరుమల కదిలించే వార్త 19 అక్టోబర్





తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన సోమవారం రాత్రి అశ్వవాహనంపై కల్కి అలంకారంలో శ్రీ మలయప్పస్వామివారు భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. గజరాజుల గంభీర నడకలు, మంగళవాయిద్యాల మధురనాదాలు, భక్తజనుల భజనలు, కోలాటాలు, జీయ్యంగార్ల ఘోషతో అశ్వవాహన సేవ వైభవంగా సాగింది. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారిని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు.

-అశ్వవాహనం.. ఇంద్రియ నిగ్రహానికి సంకేతం

సనాతన ధర్మంలో అశ్వం వేగానికి, శక్తికి, చైతన్యానికి ప్రతీక. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలతో పోల్చి, వాటిని అదుపులో ఉంచుకోవాల్సిన ఆవశ్యకతను బోధించాయి. అశ్వవాహనంపై విహరించే శ్రీమహావిష్ణువు సమస్త ఇంద్రియాలకు నియామకుడని, మనిషి తన ఇంద్రియాలను నియంత్రించుకుంటూ ధర్మమార్గంలో పయనించాలని ఈ వాహనసేవ ఆధ్యాత్మిక సందేశాన్నిస్తుంది.

-కల్కి అవతారం.. అధర్మంపై ధర్మ విజయం

కలియుగంలో అధర్మాన్ని రూపుమాపి, ధర్మాన్ని పునఃప్రతిష్ఠించే శ్రీమహావిష్ణువు కల్కి అవతార స్వరూపాన్ని ఈ అలంకారం స్ఫురింపజేస్తుంది. కలిదోషాలకు దూరంగా ఉంటూ, భగవన్నామ స్మరణ, నామసంకీర్తన, ధర్మాచరణను ఆశ్రయిస్తే ఆధ్యాత్మిక ఉన్నతిని సాధించవచ్చనే సందేశాన్ని స్వామివారి అశ్వవాహన సేవ భక్తులకు అందిస్తుంది. ధర్మరక్షణ, దుష్టశిక్షణ, శిష్టరక్షణలో పరమాత్మ సంకల్పాన్ని స్మరింపజేస్తూ భక్తులలో భక్తి, ధర్మనిష్ఠలను పెంపొందిస్తుంది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో శ్రీ ప్రభల గోపీనాథ్, బోర్డు సభ్యులు నన్నపనేని సదాశివరావు, శ్రీ పూర్ణ సాంబశివరావు, శ్రీ ఆనంద్ సాయి, శ్రీ నరేష్ కుమార్, సీవీఎస్వో కేవీ మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాయచోటిలో వారాహి విల్లా ప్రాజెక్టుకు భూమిపూజ





-నాణ్యమైన నిర్మాణాలు, అన్ని రకాల మౌలిక వసతులతో విల్లాల నిర్మాణం

-ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 19

రాయచోటి పట్టణంలో రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి వారాహి సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న విల్లా ప్రాజెక్టు దోహదపడుతుందని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి పట్టణంలోని గాలివీడు రోడ్డు మార్గంలో వారాహి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న నూతన విల్లా ప్రాజెక్టుకు నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాయచోటి చరిత్రలో ఈ రోజు శుభదినమని, పట్టణంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన విల్లా ప్రాజెక్టు ప్రారంభం కావడం సంతోషకరమని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో సుమారు 15 ఎకరాల విస్తీర్ణంలో 165 విల్లాలతో ఈ ప్రాజెక్టును నిర్మించనున్నట్లు తెలిపారు. ఇలాంటి ప్రాజెక్టులు రాయచోటి నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు.

-రియల్ ఎస్టేట్ అభివృద్ధికి సహకారం

రాయచోటిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే సంస్థలకు ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. నిబంధనలకు అనుగుణంగా అనుమతులు, రహదారులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. నూతన ఆలోచనలతో నిర్మాణ రంగంలోకి వచ్చే సంస్థలు స్థానిక అభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు.

-సొంత ఊరిలోనే ఆధునిక విల్లా సౌకర్యాలు

బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి నగరాల్లో స్థిరపడిన సాఫ్ట్‌వేర్ రంగ యువతతో పాటు ఇతర ఉద్యోగులు కూడా తమ సొంత ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారని మంత్రి పేర్కొన్నారు. పెద్ద నగరాల్లో అధిక ధరలకు లభించే విల్లాలతో పోలిస్తే రాయచోటిలో అందుబాటు ధరల్లో ఆధునిక విల్లాలు అందుబాటులోకి రావడం స్థానికులకు ప్రయోజనకరమని అన్నారు.వారాహి సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న విల్లా ప్రాజెక్టులో రహదారులు, గార్డెనింగ్‌తో పాటు ఇతర సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు. రాయచోటి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాయచోటిలో రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి ముందుకొస్తున్న సంస్థల నిర్వాహకులకు శుభం కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు ...

శివకోటి శ్రీ పీఠానికి అరుదైన గౌరవం -- ఘనంగా ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల

-ఆరంగేట్రం శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో ఆకట్టుకున్న చిన్నారులు జ్వాల ధనస్వి సాయి, దేవాన్షిక

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

అనంతపురంలోని శివకోటి శ్రీ పీఠంలో భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (APPSC) ఛైర్మన్ శ్రీ శశిధర్, అనంతపురం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ శ్రీ కె. అమర్నాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొని, గురూజీ అప్పస్వామి సమక్షంలో ప్రత్యేక పోస్టల్ కవర్‌ను ఘనంగా విడుదల చేశారు. శివకోటి శ్రీ పీఠం యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను, విశిష్టతను చాటిచెప్పే ఈ ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల కార్యక్రమానికి భక్తులు, ప్రముఖులు, ఆహ్వానితులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆధ్యాత్మికతకు, భారతీయ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది.

-చిన్నారుల ఆరంగేట్రం నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ

ఈ సందర్భంగా నిర్వహించిన శాస్త్రీయ నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు మరింత శోభను చేకూర్చాయి. ముఖ్యంగా చిన్నారులు జ్వాల ధనస్వి సాయి, దేవాన్షిక ప్రదర్శించిన ఆరంగేట్రం శాస్త్రీయ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తమ అద్భుతమైన నృత్య ప్రతిభతో, చక్కటి అభినయంతో చిన్నారులు సభికులను మంత్రముగ్ధులను చేశారు. వారి ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి విశేష ప్రశంసలు లభించాయి. ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

-ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వానికి తపాలా శాఖ గౌరవం

భారత తపాలా శాఖ ప్రత్యేక పోస్టల్ కవర్ల ద్వారా దేశంలోని చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన సంస్థలు, వ్యక్తులు, విశిష్ట సందర్భాలను ప్రజలకు పరిచయం చేస్తూ వాటి గుర్తింపును చిరస్థాయిగా నిలుపుతోంది. ఈ క్రమంలో శివకోటి శ్రీ పీఠం పేరిట ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల చేయడం ఆధ్యాత్మిక వారసత్వానికి లభించిన విశిష్ట గౌరవంగా నిలిచింది. ఈ సందర్భంగా అనంతపురం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ శ్రీ కె. అమర్నాథ్ మాట్లాడుతూ, భారత తపాలా శాఖ కేవలం ఉత్తరాలు, పార్సిళ్ల రవాణాకే పరిమితం కాకుండా, దేశంలోని గొప్ప చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రజలకు చేరువ చేయడంలోనూ విశేష కృషి చేస్తోందని తెలిపారు. ప్రత్యేక పోస్టల్ కవర్ల ద్వారా ప్రాంతీయ విశిష్టతలను జాతీయ స్థాయిలో పరిచయం చేసే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.



శివకోటి శ్రీ పీఠంలో నిర్వహించిన ఈ ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల కార్యక్రమం ఆధ్యాత్మికత, భారతీయ సంప్రదాయాలు, శాస్త్రీయ కళల సమ్మేళనంగా నిలిచింది. ముఖ్య అతిథుల సమక్షంలో గురూజీ అప్పస్వామి ఆశీస్సులతో జరిగిన ఈ వేడుక, చిన్నారుల అద్భుతమైన నృత్య ప్రదర్శనతో మరింత ప్రత్యేకతను సంతరించుకుంది. శ్రీ కె. అమర్నాథ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ అనంతపురం డివిజన్

శివకోటి శ్రీ పీఠంలో జ్వాల ధనస్వి సాయి ఆరంగేట్రం నృత్య ప్రదర్శనకు విశేష ప్రశంసలు







అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

అనంతపురంలోని శివకోటి శ్రీ పీఠంలో నిర్వహించిన ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల కార్యక్రమంలో చిన్నారి జ్వాల ధనస్వి సాయి ప్రదర్శించిన ఆరంగేట్రం శాస్త్రీయ నృత్య ప్రదర్శన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. సాంప్రదాయ నృత్య వేషధారణలో, అద్భుతమైన అభినయం, నృత్య భంగిమలు, హావభావాలతో ధనస్వి సాయి తన ప్రతిభను చాటుకుంది. ఆమె ప్రదర్శనకు ప్రేక్షకుల నుంచి ప్రశంసలు లభించాయి. ఆధ్యాత్మిక, సాంస్కృతిక వాతావరణంలో జరిగిన ఈ ప్రదర్శన కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో APPSC ఛైర్మన్ శ్రీ శశిధర్, అనంతపురం డివిజన్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ శ్రీ ఖ. అమర్నాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొనగా, గురూజీ అవ్వస్వామి సమక్షంలో ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల కార్యక్రమం జరిగింది. ధనస్వి సాయి నృత్య ప్రదర్శనకు సంబంధించిన ఫోటోను కూడా వార్తతో జతచేస్తే పత్రికా ప్రచురణకు మరింత ఆకర్షణీయంగా ఉంటుంది.

శ్రీదేవి భూదేవి శ్రీనివాస వైకుంఠ అలంకరణము లో భక్తులకు దర్శనము ఇస్తున్నా ఖాద్రీ నృసింహ స్వామి వారు











కదిరి పట్టణం, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

ప్రహ్లాద సమేత స్వయంభూగా వేలశి యున్న క్షేత్రము శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము కదిరి పట్టణము – 515591, శ్రీ సత్యసాయి జిల్లా ఆంధ్రప్రదేశ్ ఫోన్ నెం : 08494 – 221066, 221366 email: endow-eokadiri@gov.in, ac_eo_ kadiri@ yahoo.co.in WebSite www.aptemples.ap.gov.in శ్రీవారి దశరా శరన్నవరాత్రి ఉత్సవములు –2026 శ్రీవారి ఆలయములో 11.10.2026 నుండి 20.10.2026 వరకు దశరా శరన్నవరాత్రి ఆలంకార మహోత్సవములు జరుగును దశరా శరన్నవరాత్రి ఉత్సవములలో భాగంగా 9 రోజు నేడు 19.10.2026 వతేదిన స్వామి వారు శ్రీదేవి భూదేవి శ్రీనివాస వైకుంఠ అలంకరణము లో భక్తులకు దర్శనము ఇస్తున్నా ఖాద్రీ నృసింహ స్వామి వారు.. Follow For Official more info like & follow :- Flow to the Official links:::- https://www.instagram.com/slns_temple_kadiri/ https://www.facebook.com/LakshmiNarasimhaSwamyKadiri PageleT –ఖాద్రీ–లక్ష్మీనరసింహ–స్వామి–వారి–దేవస్థానము–కదిరి–పట్టణము– https://www.facebook.com/profile.php?idR100089703767794 Donations/ Sevas / Darshanam / the Below link for Official Govt Website https://www.aptemples.ap.gov.in/en-in/home search temple and type kadiri then display in Devasthanam Name...

పల్లె నుంచి పట్టణం వరకు ప్రగతి చూపడమే మన లక్ష్యం

-ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్న ఎమ్మెల్యే వరిటాల సునీత

-చెప్పాం - చేస్తున్నాం ప్రచార కరపత్రాన్ని విడుదల

-విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించిన ఎమ్మెల్యే సునీత





రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

2024 ఎన్నికల్లో ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి ఆమె 'చెప్పాం.. చేస్తున్నాం' అనే ప్రగతి నివేదిక కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా గృహ నిర్మాణం కింద 1,707 ఇళ్ళు, 4,334 మందికి ఇంటి స్థలాలు, 2,475 తాగునీటి కనెక్షన్లు, 13,261 విద్యుత్ కనెక్షన్లతో పాటు 7,260 మందికి నైపుణ్యాభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. మౌలిక వసతుల పరంగా నియోజకవర్గంలో 149 కి.మీ. ఇంటి ముందు రోడ్లు, 46 కి.మీ. ప్రధాన రహదారులు, 12 కి.మీ. డ్రైనేజీ పనులతో పాటు కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మార్చామన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో రాప్తాడు నియోజకవర్గం అగ్రగామిగా ఉందంటూ---ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద రూ. 624.68 కోట్లు, తల్లికి వందనం ద్వారా రూ. 147.75 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ. 136.98 కోట్లు నేరుగా లబ్ధిదారులకు అందజేశామని సునీత తెలిపారు. వీటితో పాటు నియోజకవర్గంలో 4.60 లక్షల అన్న క్యాంటీన్ భోజనాలు, దీపం 2.0 కింద 97,123 ఉచిత గ్యాస్ సిలిండర్ల వంపిణీ జరిగిందని, స్త్రీ శక్తి వథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా సాగుతోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఏవైతే హామీలు ఇచ్చామో, ఆ హామీలను నూటికి నూరు శాతం తప్పకుండా అమలు చేసి చూపిస్తున్నామని ప్రజలకు వివరించాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులను వివరించారు. టీఎన్ఎస్ఎఫ్, తెలుగు యువత, మహిళా, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వంటి 34 ప్రత్యేక విభాగాలను పూర్తిస్థాయిలో రంగంలోకి దిగాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి సదస్సులు నిర్వహించాలన్నారు. ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు. ప్రతి అభ్యర్థి స్థానిక సంస్థల ఓటర్ల మద్దతు కోరుతూ ఒక వీడియో రికార్డ్ చేయాలన్నారు. ఐటీ టీమ్ ఆధ్వర్యంలో 'మై టీడీపీ' యాప్ ద్వారా ఈనెల 27 వరకు జరిగే ఇంటింటి ప్రచారాన్ని, ప్రజల స్పందనను, లబ్ధిదారుల టెస్టిమోనియల్స్‌ను ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తూ ప్రచారాన్ని పర్యవేక్షిస్తారని ఎమ్మెల్యే సునీత తెలిపారు.

మున్సిపల్ కూటమి చైర్మన్ అభ్యర్థి బుట్టా లక్ష్మీ, కౌన్సిలర్ అభ్యర్థులకు పార్టీ బీ ఫామ్ అందజేసిన ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ కూటమి అభ్యర్థి బుట్టా లక్ష్మీ తిమ్మరాజు, కూటమి కౌన్సిలర్ అభ్యర్థులు అందరికి నేడు ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పార్టీ బీ ఫామ్ అందజేయడం జరిగింది..



గాజుల శ్రీరాములు తల్లిగారికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని, ఎస్సార్సీ చైర్మన్ రాజగోపాల్, టీడీపీ నాయకులు





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

అనంతపురం జిల్లా కంబదూరు మాజీ సర్పంచ్, టీడీపీ సీనియర్ నాయకుడు గాజుల శ్రీరాములు శ్రీ తల్లి లక్ష్మీదేవి స్వర్గస్థులయ్యారు..విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎస్సార్సీ చైర్మన్ ముత్తినేని రాజగోపాల్, టీడీపీ సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, కర్లకుంట రామాంజనేయులు, కరణం రామ్మోహన్ చౌదరి, ఆవుల తిప్పేస్వామి, దండా వెంకటేషులు, తలారి ఎర్రిస్వామి, గోళ్ళ వెంకటేషులు, మల్లిపల్లి నారాయణ, లింగా సురేంద్ర, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి భర్త బుట్టా తిమ్మరాజు, మల్లారెడ్డి, గోవిందరెడ్డి, గోళ్ళ రమేష్ టీడీపీ నాయకులతో కలసి పూలమాల వేసి ఘన నివాళి అర్పించి, అనంతరం శ్రీరాములును ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

చెప్పిన ప్రతి పనిని చేశాం.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నాం

-రెండేళ్లలో మా కూటమి ప్రభుత్వ పనితీరు ఇది.. దగ్గుపాటి ప్రసాద్

- చెప్పాం..చేస్తున్నాం కరపత్రాన్ని విడుదల చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

-171 కి.మీ. సీసీ రోడ్లు, 46 కి.మీ. ప్రధాన రహదారులు, 68 కి.మీ డ్రైనేజీలు నిర్మించామన్న దగ్గుపాటి

- చేసిన ప్రతి పనిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశా నిర్దేశం



అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీలు నెరవేరుస్తూ చెప్పిన ప్రతి పని చేస్తూ ముందుకు సాగుతున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. టిడిపి అర్బన్ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి నందిరెడ్డి శ్రీనివాసులు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన చెప్పాం.. చేస్తున్నాం అనే ప్రగతి నివేదిక కరవత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ వల్లె నుంచి పట్టణం వరకు ప్రగతి చూపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సాధించిన సంక్షేమ, అభివృద్ధిని గణాంకాలతో సహా వివరించారు. అర్బన్ వరిధిలో 872 ఇళ్ళ నిర్మాణం, 7,375 మందికి ఇంటి స్థలాలు, 7,384 కొత్త విద్యుత్ కనెక్షన్లు విజయవంతంగా అందించామన్నారు. యువత భవిష్యత్తు కోసం నైపుణ్యాభివృద్ధి శిక్షణ ద్వారా 27,171 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించామని తెలిపారు. నగర మౌలిక వసతుల కల్పనలో భాగంగా 171 కి.మీ. అంతర్గత సిమెంట్ రోడ్లు, 46 కి.మీ. ప్రధాన రహదారులు, 68 కి.మీ. మేర మ్యాజిక్ డ్రైన్స్ నిర్మించి నగర రూపురేఖలను మార్చామన్నారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో అనంతపురం అర్బన్ అగ్రగామిగా ఉందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద రూ. 301.03 కోట్లు, తల్లికి వందనం ద్వారా రూ. 152.50 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద రూ. 97 లక్షలు నేరుగా లబ్ధిదారులకు అందజేశామని ఎమ్మెల్యే వివరించారు. వీటితో పాటు పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల ద్వారా నగరంలో 12.41 లక్షల భోజనాలు అందించామని, దీపం 2.0 కింద 4.35 లక్షల ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామని, స్త్రీ శక్తి ద్వారా మహిళలు 47 లక్షల సార్లు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని తెలిపారు. 'సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు' అనే నినాదంతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వ ప్రగతిని అక్టోబర్ 19 నుండి 27 వరకు నిర్వహించే ప్రత్యేక ప్రచారం ద్వారా 'వీఎఐఎ' యాప్ సాయంతో ప్రతీ ఇంటికీ తీసుకెళ్లాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రోడ్డును దున్నేసినందుకు సిగ్గుపడాలి: నారా లోకేశ్

-వుల్లంపేట మండలంలో కొత్తగా వేసిన రోడ్డును ధ్వంసం చేశారని ఆరోపణ

-వైసీపీ నేతలే ట్రాక్టర్‌తో రోడ్డును తవ్వేశారన్న మంత్రి నారా లోకేశ్

-రూ.4.75 కోట్లతో నిర్మించిన రోడ్డు అని వెల్లడి

-ఇది కక్షపూరిత చర్య అని, ప్రజలపై దాడి అని తీవ్ర ఆగ్రహం

-బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, పోలీసులకు విజ్ఞప్తి



కదిలించే వార్త, అక్టోబర్ 19 :

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలో దారుణమైన ఘటన చోటుచేసుకుందని, వైసీపీ నాయకుల కక్షపూరిత చర్యలకు ఇది నిదర్శనమని ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న ప్రజల కోసం రూ.4.75 కోట్లతో నిర్మించిన తారు రోడ్డును, వేసిన నాలుగు రోజులకే వైసీపీ నేతలు ట్రాక్టర్‌తో ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. ఈ చర్య దిగ్భ్రాంతికరమని, సిగ్గుచేటని ఆయన అభివర్ణించారు. పుల్లంపేట మండలంలోని అనంతసముద్రం, పావక్కగారిపల్లె గ్రామాల ప్రజల సౌకర్యార్థం ఈ రోడ్డును నిర్మించామని లోకేశ్ తెలిపారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ ఫలించి రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో గ్రామస్థులు సంతోషంగా ఉన్నారని, కానీ వారి ఆనందాన్ని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు ఈ దుశ్చర్యకు పాల్పడ్డారని అన్నారు. "ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేయడం రాజకీయం అనిపించుకోదు. ఇది కచ్చితంగా ప్రజలపై జరిగిన అహంకారపూరిత దాడి. కక్ష సాధింపు చర్యలతో ప్రజాధనాన్ని ఇలా నాశనం చేయడం అత్యంత హేయమైన చర్య" అని లోకేశ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి జిల్లా కలెక్టర్‌ను, జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఆయన కోరారు. ధ్వంసమైన రోడ్డును వీలైనంత త్వరగా పునరుద్ధరించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అరాచక చర్యలను ఉపేక్షించేది లేదని, చట్టప్రకారం నిందితులకు శిక్ష పడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు.–

అనంత సమక్షంలో వైయస్సార్ సీపీ లోకి చేరిన టీడీపీ మైనార్టీ నాయకుడు కె.ఎం. ముక్తియార్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

అనంతపురం నగరంలోని టీడీపీ నుండి వైయస్సార్ సీపీ లోకి చేరికల వరంపర కొనసాగుతుంది. సోమవారం సాయంత్రం అనంతపురం నగరంలోని 14వ డివిజన్ బూత్ ప్రెసిడెంట్ కె.ఎం. ముక్తియార్ ఆయన అనుచరులు, కుటుంబసభ్యులతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరిని పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, అనంతపురం నగర మేయర్ అభ్యర్థి సీ. రమేష్ లు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కె.ఎం. ముక్తియార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముస్లిం మైనారిటీలకు చేసింది శూన్యమని, జగన్మోహన్ రెడ్డి గారితోనే మైనార్టీల సంక్షేమం సాధ్యమని చెప్పారు. కె.ఎం. ముక్తియార్ తో పాటు ఈడిగ రామకృష్ణ, జి. రాజ్ కుమార్, మాధవ, రాఘవ, బాషా, శర్మన్, సలీమ్, షఫీ, జావిద్, బాషా మధినా, ఎం.షఫీ, రియానా, నూర్ జహాన్, గౌసియా బి, లక్ష్మమ్మ, లతో పాటు పెద్ద ఎత్తున ముస్లిం మైనారిటీ లు చేరారు.



ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారు: ఎస్వీ సతీష్‌రెడ్డి



కడప అక్టోబర్ 19 కదిలించే వార్త

ం రాష్ట్రంలో అధికార పార్టీ ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేస్తోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌రెడ్డి విమర్శించారు. స్థానిక ఎన్నికల్లో నామినేషన్లు వేయకుండా అడ్డంకులు సృష్టించడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని అన్నారు. పుంగనూరులో ప్రారంభమైన ఈ విధానాన్ని కడప వరకు తీసుకొచ్చారని ఆరోపించారు. పులివెందులలో నామినేషన్ల సందర్భంగా అడ్డంకులు సృష్టించారని, రాయచోటిలో శ్రీకాంత్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగిందని ఆరోపించారు. ఈ ఘటనలపై ఎన్ని కేసులు నమోదు చేశారు, ఎంతమందిని అరెస్టు చేశారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల హామీలను నెరవేర్చలేదని, మహిళలకు నెలకు రూ.1,500, సూపర్ సిక్స్ హామీలు, నిరుద్యోగ భృతి ఏమయ్యాయని నిలదీశారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకే జగన్‌పై విమర్శలు చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వానికి ప్రజల్లో నమ్మకం ఉంటే ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి, ఓటు హక్కును కాపాడేలా అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని సతీష్‌రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ పాక సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మేయర్ అభ్యర్థిని ఎందుకు తిరస్కరించలేదు



కడప అక్టోబర్ 19 కదిలించే వార్త

కడపలోని మేయర్ అభ్యర్థిని ఎందుకు నామినేషన్ పత్రాలు తిరస్కరించలేదని వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్రారెడ్డి, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి,మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వైఎస్ఆర్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పక్క జిల్లాల నుంచి పక్క రాష్ట్రాల నుంచి రౌడీలను గుండాలను తెప్పించుకొని మద్యం గంజాయి అందించే మత్తులో ఉంచి మేము కనుసైగ చేసిన వారందరిని కొట్టండి అని కూటమి ప్రభుత్వం ప్రవర్తించిందని తెలిపారు. దీనికి పోలీసులు కూడా తమ వంతు సహకారం ప్రభుత్వానికి అందించారని ఆరోపించారు. ఎలక్షన్లో 30 యాక్టివ్ 144 సెక్షన్లు వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థిగా వర్తించాయి గాని కూటమి అభ్యర్థులు వర్తించలేదని ఈ ఎన్నికల్లో నిరూపించారని తెలిపారు. వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థులు అధైర్య పడవద్దని 2029 లో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే ఇప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలను రద్దుచేసి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. ఎవరైనా బాధితుడు పోలీసులకు తమ బాధ చెప్పితే వైసిపి అభ్యర్థులపైనే పోలీసులు కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని తెలిపారు. వీటన్నిటి అక్రమాలకు పోలీసులు, అధికారులు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష , ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి,మేయర్ అభ్యర్థి బండి దీప్తి, నిరంజన్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారుం

దసరా సందర్భంగా రాయచోటి వీరభద్రస్వామి ఆలయంలో దసరా ఉత్సవాలలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి,సతీమణి హరితమ్మ ప్రత్యేక పూజలు

-భద్రకాళి సమేత వీరభద్రస్వామిని సతీసమేతంగా దర్శించుకున్న రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

-ఆలయ మర్యాదలతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఘన స్వాగతం





రాయచోటి కదిలించే వార్త అక్టోబర్ 19

దసరా పండుగ సందర్భంగా రాయచోటి పట్టణంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయాన్ని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీసమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లివేదవ ంత్రోచ్చారణల మధ్య మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికి, ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. తదనంతరం మంత్రి స్వామివారిని దర్శించుకుని రాష్ట్ర ప్రజల సుఖశాంతులు, అభివృద్ధి, ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ అధికారులు, అర్చకులు మంత్రికి తీర్థప్రసాదాలు అందజేసి స్వామివారి ఆశీర్వచనాలు అందించారు. మంత్రి వెంట ఆలయ ఈవో రమణారెడ్డి ఆలయ చైర్మన్ మనోజ్ మరియు బోర్డు మెంబర్లు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో రేపు శ్రీ వృషభాచలేశ్వర స్వామి గ్రామోత్సవం

వేంపల్లె అక్టోబరు 19(కదిలించే వార్త):

శరన్నవరాత్రి (దసరా) వర్వదినాన్ని పురస్కరించుకుని వేంపల్లె పట్టణంలోని శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో అక్టోబరు 20వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శమీ దర్శనం, విశేష పూజలు, గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కడప సుభాష్, ఆలయ చైర్మన్ పి.వి. రమణ తెలిపారు.దేవస్థానం ముఖ్య అర్చకులు పి. హరి ప్రవీణ్, అర్చకులు తిరుమల వేణు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి శమీ పూజలు, గ్రామోత్సవంలో భాగస్వాములై తీర్థప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

ఎన్నికల వ్యూహంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సరికొత్త ట్రెండ్









-ఉదయాన్నే నగరంలోని నీరు ప్రగతి పార్క్‌లో మార్నింగ్ వాక్ కార్యక్రమం

-సీనియర్ సిటిజన్స్, మార్నింగ్ వాకర్స్ తో ఎమ్మెల్యే మాటా మంతి

-ఎమ్మెల్యే తో పాటు బిజెపి నేతలు, సంధిరెడ్డి శ్రీనివాసులు కాపు రామచంద్రారెడ్డి

-పార్కు బయట సామాన్య వ్యక్తిలా టీ తాగుతూ అందర్నీ పలకరించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సరికొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టారు. సంప్రదాయ ప్రచార శైలికి భిన్నంగా, నేరుగా ప్రజల వద్దకు వెళ్తూ వినూత్న వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయాన్నే నగరంలోని ప్రముఖ నీరు ప్రగతి పార్క్ లో మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు, సీనియర్ నేత కాపు రామచంద్రారెడ్డి మరియు కూటమి ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్కులో మార్నింగ్ వాక్ చేస్తున్న నగర ప్రముఖులు, సీనియర్ సిటిజన్స్ మరియు వాకర్స్‌తో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆత్మీయంగా మాటా-మంతి కలిపారు. నగరంలో ప్రస్తుతం జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. నగరాన్ని మరింత సుందరంగా, సకల సదుపాయాలతో ఎలా తీర్చిదిద్దాలో వారి నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. కూటమి మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ విజయానికి మద్దతు ఇవ్వాలని, నగర ప్రగతి ప్రయాణం నిరంతరాయంగా సాగాలంటే కూటమి గెలుపు అవసరమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యే అడిగిన వెంటనే సీనియర్ సిటిజన్స్, వాకర్స్ స్పందిస్తూ.. కూటమి అభ్యర్థి పట్ల నగర ప్రజల్లో అత్యంత సానుకూల వాతావరణం ఉందన్నారు. పార్కులో ప్రచారం ముగించుకుని బయటకు వచ్చిన ఎమ్మెల్యే అక్కడ రోడ్డు పక్కన ఉన్న సామాన్య వ్యక్తులతో కలిసి కూర్చుని టీ తాగారు. ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా సామాన్యుడిలా టీ తాగుతూ, అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్రంలో, రాష్ట్రంలో మరియు స్థానిక మున్సిపాలిటీలో ఒకే కూటమి ప్రభుత్వం ఉంటేనే నిధుల కొరత లేకుండా నగరాలు వేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. అనంతపురం అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరి సూచనలు, వారి ఓట్లు కూటమికి అత్యంత కీలకమైనవన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి లభిస్తున్న స్పందన చూస్తుంటే.. కూటమి మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ అత్యంత భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు.

కూటమి నేతల్లో లో ఓటమి భయం..

-ప్రశాంతతకు నిలయమైన అనంతపురం లో గత రెండున్నర సంవత్సరాలుగా దౌర్జన్యాలు, దోపిడీలు

-పోలీస్, రెవిన్యూ వ్యవస్థలను గుప్పెట్లో పెట్టుకుని సామాన్యుల ఆస్తులపై కన్ను

-రేషన్ బియ్యంను బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటున్న ఎమ్మెల్యే అనుచరులు

-కూటమి అరాచక పాలన పట్ల విసుగు చెందిన ప్రజలు

-అనంతపురం లో ఏ డివిజన్ కు వెళ్లినా వైయస్సార్ సీపీ అభ్యర్థులకు బ్రహ్మరథం

-వైయస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్ తోపాటు, 62 మంది కార్పొరేటర్లను గెలిపించాలనే దృఢ నిశ్చయంతో నగర ప్రజలు

-వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం

-నవోదయ కాలనీ టీడీపీ బూత్ కన్వీనర్ గాయత్రి తో పాటు పలుకుటుంబాలు వైయస్సార్ సీపీ లో చేరిక

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న మున్సిపల్, స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామనే ఓటమి భయంతో కూటమి నేతలు ఎక్కడ చూసినా వైయస్సార్ సీపీ అభ్యర్థులపై దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారని పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. సోమవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీ టీడీపీ బూత్ కన్వీనర్ గాయత్రి తో పాటు 27,29 డివిజన్ లకు చెందిన పలు కుటుంబాలు ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి



ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్ ల సమక్షంలో వైయస్సార్ సీపీ లోకి చేరారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రశాంతతకు నిలయమైన అనంతపురం లో గత రెండున్నర సంవత్సరాలుగా దౌర్జన్యాలు, దోపిడీలు ఎక్కువైపోయాయన్నారు. రెవెన్యూ, పోలీస్ వ్యవస్థలను అడ్డుపెట్టుకుని సామాన్యుల ఆస్తులకు రక్షణ లేకుండా చేస్తున్నారని విమర్శించారు. పేదల ఇల్లు, స్థలాలను లాక్కుంటున్నా పోలీస్ వ్యవస్థ ప్రేక్షక పాత్ర పోషిస్తుందని వాపోయాడు. పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యంను ఎమ్మెల్యే అనుచరులు బ్లాక్ మార్కెట్ లో అమ్ముకుంటున్నారన్నారు. కూటమి ప్రజాప్రతినిధులు తీరుకు అనంతపురం నగర ప్రజలు విసిగిపోయారని, నగరంలోని ప్రతి డివిజన్లోనూ వైయస్సార్ సీపీ అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో వైయస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ తో పాటు 62 డివిజన్ లలో పోటీ చేస్తున్న వైయస్సార్ సీపీ కార్పొరేటర్లను గెలిపించాలనే దృఢ నిశ్చయంతో నగర ప్రజలు వున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి కంటే ఎక్కువ సంక్షేమం అందిస్తామంటూ సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చి సంక్షేమం పథకాలను అమలు చేయకపోగా నిత్యవసర సరుకుల ధరలు అమాంతంగా పెరిగిపోతున్నా ప్రభుత్వం నుండి సహాయక చర్యలు శూన్యమని మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంపంగి రామంజీనేయులు, నాయకులు చిరంజీవి, గుజ్జల నారాయణ, సంపంగి రవి కుమార్, సర్దార్, తిరుపాలు, శశిధర్ రెడ్డి,విజయ్, మధు,శ్రీరాములు,హుస్సేన్,సాకే రామంజి నేయులు,నాగరాజు,ప్రభాకర్,దివాంజీ రావు, శివ శంకర, నారాయణ స్వామి,వెంకీ,ఆధామ్ తదితరులు పాల్గొన్నారు.

గుంతకల్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా యశోదకు బీఫామ్ అందజేత





-చైర్మన్ ఎన్నికపై నెలకొన్న ఉత్కంఠకు తెర.. సమస్యలను పరిష్కరించి యశోదకు అవకాశం

-బిఫామ్ ను అందజేసిన జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు

గుంతకల్లు, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

అనంతపురం జిల్లా గుంతకల్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు సంబంధించి నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ, చైర్మన్ అభ్యర్థిగా యశోద కి తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం బీఫామ్ అందజేసింది. ఈ సందర్భంగా యశోద కి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు నామినేషన్ అందజేశారు. గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ తో కలిసి కలిసి యశోద కి బీఫామ్ అందజేశారు. చైర్మన్ ఎన్నికకు సంబంధించి నెలకొన్న అనిశ్చితికి ముగింపు పలుకుతూ, నాయకులు సమన్వయంతో వ్యవహరించి ఉన్న సమస్యలను పరిష్కరించారు. అనంతరం పార్టీ నిర్ణయం మేరకు యశోద గారికి చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించారు. ఈ పరిణామంతో గుంతకల్ మున్సిపల్ చైర్మన్ ఎన్నికపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. పార్టీ నాయకుల సమన్వయం, చర్చల అనంతరం తీసుకున్న నిర్ణయంతో ఎన్నికల ప్రక్రియ తదుపరి దశకు చేరుకుంది.

ఒక్క ఓటు కూడా చీలకూడదు.. విజయవాడలో వంగవీటి రాధాను గెలిపించుకుందాం: టీడీపీ ప్రకటన

-విజయవాడ మేయర్ అభ్యర్థి వంగవీటి రాధాకు టీడీపీ పూర్తి మద్దతు

-సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించిన పార్టీ

-రాధాను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపు

-కులతత్వం రెచ్చగొట్టేవారికి బుద్ధి చెప్పాలని కోరిన టీడీపీ

-కూటమి గెలుపుతో విజయవాడను అభివృద్ధి చేస్తామని హామీ

కదిలించే వార్త 19 అక్టోబం

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికల నేపథ్యంలో, కూటమి అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ అభ్యర్థిత్వంపై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారానికి తెలుగుదేశం పార్టీ చెక్ పెట్టింది. రాధాకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేస్తూ అధికారికంగా ఓ ప్రకటన విడుదల చేసింది. కొద్ది రోజులుగా రాధా అభ్యర్థిత్వంపై టీడీపీలో భిన్నాభిప్రాయాలు ఉన్నట్లుగా సాగుతున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ, అది పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పింది. ఈ మేరకు టీడీపీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. "కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను అందరూ చూస్తున్నారు. ఇప్పుడు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో కూడా కూటమి అభ్యర్థినే గెలిపించుకుందాం," అని పిలుపునిచ్చింది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడిగా బరిలో నిలిపిన వంగవీటి రాధాకృష్ణను తిరుగులేని మెజార్టీతో గెలిపించాలని కోరింది. కులాల పేరుతో రెచ్చగొట్టి ఓట్లు చీల్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, అలాంటి కుట్రలను తిప్పికొట్టాలని టీడీపీ తన ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. "కులం పేరుతో ఎవరు ఎన్ని విధాలుగా రెచ్చగొట్టినా కూటమి ఓటు చీలకుండా మన అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణను గెలిపించుకుందాం. కులతత్వం రెచ్చగొడుతున్న వారికి



దీటుగా సమాధానం ఇద్దాం" అని పార్టీ శ్రేణులకు, ప్రజలకు స్పష్టం చేసింది. రాధా గెలుపు కోసం కూటమిలోని మూడు పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తాయని, ఆయన విజయంతో విజయవాడ కార్పొరేషన్‌ను అద్భుత నగరంగా తీర్చిదిద్దుతామని టీడీపీ భరోసా ఇచ్చింది.

22 మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా వేయండి: ఈసీకి వైసీపీ వినతి

-22 మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా వేయాలని ఈసీని కోరిన వైసీపీ

-టీడీపీ దాడులతో నామినేషన్లు వేయలేకపోయామని ఆరోపణ


-హింసాత్మక ఘటనలపై ఎన్నికల కమిషనర్‌కు వీడియో ఆధారాలు అందజేత

-488 వార్డుల్లో అభ్యర్థులు లేకుండా పోయారని ఫిర్యాదులో వెల్లడి

కదిలించే వార్త 19 అక్టోబర్

కుప్పం చైర్మన్ అభ్యర్థి కిడ్నాప్ అయ్యారని, వలువురిపై దాడులు జరిగాయని ఆందోళన

రాష్ట్రంలోని 22 పట్టణ స్థానిక సంస్థల్లో కొత్తగా నామినేషన్లు స్వీకరించాలని లేదా ఎన్నికలను వాయిదా వేయాలని వైసీపీ నేడు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఈసీ) కోరింది. అధికార టీడీపీ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ నేతల బృందం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాను కలిసి ఫిర్యాదు చేసింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, నారాయణమూర్తి తదితరులు కమిషనర్‌ను కలిసి దాడులకు సంబంధించిన వీడియో ఆధారాలతో కూడిన పెన్‌డ్రైవ్‌ను, మూడు వినతిపత్రాలను సమర్పించారు. అనంతరం అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఓటమి భయంతోనే టీడీపీ కార్యకర్తలు తమ నామినేషన్ పత్రాలను చించివేశారని, కొన్నిచోట్ల పోలీసులు వారికి సహకరించగా, మరికొన్ని ప్రాంతాల్లో పోలీసులే స్వయంగా పత్రాలను లాక్కున్నారని ఆరోపించారు. ఈ 22 పురపాలక సంఘాల్లో మొత్తం 809 వార్డులు/డివిజన్లు ఉండగా, కేవలం 321 చోట్ల మాత్రమే తమ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగలిగారని వైసీపీ వివరించింది. మిగిలిన 488 చోట్ల తమ పార్టీ తరఫున అభ్యర్థులే లేకుండా చేశారని, 8 మున్సిపల్ చైర్మన్ పదవులకు కూడా నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని తెలిపింది. మైదుకూరులో 19 నామినేషన్ పత్రాలను చించివేసిన నేపథ్యంలో ఎన్నికల సంఘం అక్కడ ఎన్నికలను వాయిదా వేసిందని, అదే తరహా చర్యలు ఈ 22 ప్రాంతాల్లోనూ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీలు మిథున్ రెడ్డి, గురుమూర్తి, అవినాశ్ రెడ్డిపై జరిగిన దాడులను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆత్మకూరు, కనిగిరిలో స్ట్రూటినీ కేంద్రాల్లోనే నామినేషన్ పత్రాలను చించివేశారని తెలిపారు. ప్రొద్దుటూరు, కుప్పంలో వైసీపీ కార్యకర్తలపై దాడులు జరిగాయని, కుప్పంలో చైర్మన్ అభ్యర్థి విజయ్ కుమార్ అపహరణకు గురయ్యారని, ఆయన ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అపహరణకు గురైన అభ్యర్థులను వెంటనే కాపాడి, వారి కుటుంబాలకు రక్షణ కల్పించాలని కోరారు. సీసీటీవీ కెమెరాలు, వెట్‌కాస్టింగ్ ఏర్పాటు చేయాలన్న హైకోర్టు ఆదేశాలను పక్కాగా అమలు చేయాలని, హింసకు పాల్పడిన టీడీపీ నేతలపై కేసులు నమోదు చేయాలని, వారికి సహకరించిన అధికారులను ఎన్నికల విధుల నుంచి తక్షణమే తొలగించాలని విజ్ఞప్తి చేశారు. తిరుపతి మేయర్ అభ్యర్థి వాసు యాదవ్ బీ ఫారాల సర్టిఫికెట్ల అంశాన్ని నిబంధనల ప్రకారం, ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా పరిశీలించాలని కోరారు. ఏకగ్రీవాలను ప్రకటించే ముందు బాధితులైన తమ అభ్యర్థులకు మరోసారి అవకాశం కల్పించాలని స్పష్టం చేశారు.



నగర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళదాం..

















-బీసీ బిడ్డగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

-ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం.. అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్దాం

-గత వైసీపీ ప్రభుత్వంలో నగరంలో చేసిన అభివృద్ధి అందరికీ తెలిసిందే..

-కూటమి ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెబుదాం..

-నవోదయ కాలనీలో 50 కుటుంబాలు వైసీపీలో చేరిక

-పలువురు నేతలని కలిసిన వైసీపీ మేయర్ అభ్యర్థి బీసీ రమేష్ గౌడ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ స్థానానికి వైయసఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ రమేష్ గౌడ్, నగర అభివృద్ధినే తన ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. నగరంలోని సమస్యలను పరిష్కరించడానికి, అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడానికి ప్రజలు వైసీపీకి పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు.

బీసీ బిడ్డగా ప్రజల ముందుకు : తాను బీసీ బిడ్డగా ప్రజల ముందుకు వస్తున్నానని, మీ ఆశీర్వాదం, విశ్వాసం తనకు అత్యంత ముఖ్యమని రమేష్ గౌడ్ అన్నారు. పార్టీ అధిష్ఠానం తనపై నిర్ణయించిన నిర్ణయానికి కృతజ్ఞతలు తెలిపి, మేయర్‌గా ఎన్నికైతే అందరి కోసం పనిచేస్తానని ప్రకటించారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు : ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేస్తే నగర అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లవచ్చని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. నగరంలోని 62 డివిజన్లలో వైసీపీ విజయం సాధించడమే తమ లక్ష్యమని, దీని ద్వారా ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించగలమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వ అభివృద్ధిని గుర్తుచేస్తూ : గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అనంతపురం నగరంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలిసిందేనని రమేష్ గౌడ్ అన్నారు. ఆ అనుభవంతోనే వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే నగరానికి మరింత సమగ్రమైన అభివృద్ధి అందుతుందని ఆయన విశ్వసిస్తున్నారు.

పలువురి మద్దతు : రమేష్ గౌడ్ అభ్యర్థిత్వానికి మద్దతుగా పలువురు నేతలు, కార్యకర్తలు ముందుకు వచ్చారు. అలాగే విద్యార్థి, యువజన సంఘాల నాయకులు కూడా ఆయన విజయానికి పూర్తి మద్దతు ప్రకటించారు. మేయర్ స్థానానికి ఈసారి తొలిసారిగా ప్రత్యక్ష ఎన్నిక జరుగుతుండగా, వైసీపీ తరపున బీసీ రమేష్ గౌడ్ పోటీ చేస్తున్నారు. నామినేషన్ దాఖలు చేసిన తర్వాత ఆయన ప్రచారాన్ని మరింత తీవ్రంగా కొనసాగిస్తున్నారు.

-బీజేపీ నేత విక్రమ్‌ను కలిసిన రమేష్ గౌడ్

అనంతపురం నగర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి చిట్లూరు రమేష్ గౌడ్ భారతీయ జనతా పార్టీ నేత డాక్టర్ విక్రమ్‌ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురి మధ్య ఆత్మీయ చర్చలు జరిగాయి. ఈ భేటీలో అనంతపురం నగరాభివృద్ధి, ప్రజల సమస్యలు, పరిపాలనా అవసరాలపై విస్తృతంగా చర్చించారు. మేయర్ అభ్యర్థిగా రమేష్ గౌడ్ అభ్యర్థిత్వానికి డాక్టర్ విక్రమ్ సానుకూలంగా స్పందించడం జరిగింది. నగరంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు కలిసి పనిచేస్తామని ఇరువురూ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అనంతపురం నగర సమస్యలను పరిష్కరించడానికి ప్రజల సహకారం అవసరమని రమేష్ గౌడ్ తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తాను ప్రజలకు అండగా నిలిచి, నగరాభివృద్ధికి కృషి చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు.

-రమేష్ గౌడ్‌కు ఎర్రిస్వామి రెడ్డి ఆత్మీయ సందడి

అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ పీఠానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిట్లూరు (బీసీ) రమేష్ గౌడ్, సీనియర్ నాయకుడు ఆలూరు ఎర్రి స్వామి రెడ్డిని వారి నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురూ ఆత్మీయంగా పలకరించుకుని, అనంతపురం నగర అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. నగరంలో నీటి సమస్యలు, రోడ్ల నాణ్యత, పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, యువత, మహిళల సంక్షేమం వంటి ప్రజా సమస్యలపై రమేష్ గౌడ్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. మేయర్‌గా ఎన్నికైతే అనంతపురం నగరాన్ని అందమైన, పరిశుభ్రమైన, అభివృద్ధి చెందిన నగరంగా మార్చడమే తన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ఎర్రిస్వామి రెడ్డి రమేష్ గౌడ్ అభ్యర్థిత్వాన్ని స్వాగతించి, ప్రజల కోసం నిస్వార్థ సేవ చేయాలని సూచించారు. నగర ప్రజల అవసరాలను దగ్గరగా గమనించి, వాటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని ఆయన సలహా ఇచ్చారు.

-మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌కు వైసీపీ నాయకుల ఆదరణ

అనంతపురం నగర పాలక సంస్థ వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌ను పలువురు వైఎస్సార్సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మేయర్ అభ్యర్థి విజయానికి తమ వంతు కృషి చేస్తామని, పార్టీ విజయం కోసం సమష్టిగా పనిచేస్తామని ప్రకటించారు. మేయర్ అభ్యర్థిగా రమేష్ గౌడ్‌కు లభించిన అవకాశం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న నగర పాలక సంస్థ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థి విజయం సాధించేలా అందరూ కలిసి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో అనంతపురం నగరానికి అవసరమైన అభివృద్ధి చర్యలు చేపడతానని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతా ప్రాతిపదికన పరిష్కరించడం, నగరాభివృద్ధికి కావాల్సిన చర్యలు చేపట్టడమే తన లక్ష్యమని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మేయర్ అభ్యర్థికి అభినందనలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని, ప్రజలకు పార్టీ అభిప్రాయాలను విశ్వసనీయంగా చేర్చాలని కోరారు. వైఎస్సార్సీపీ నాయకత్వం ఆదేశాల మేరకు అందరూ ఐక్యంగా నిలిచి పనిచేస్తారని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

-రమేష్ గౌడ్‌కు స్థానిక నాయకుల ఆత్మీయ సమావేశం

అనంతపురం నగర పాలక సంస్థ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, ప్రసన్నాయనపల్లి మాజీ సర్పంచ్ మహానంద రెడ్డి, ఇండియన్ డ్రైవింగ్ స్కూల్ బాబు, వారి మిత్రబృందాన్ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా నగర అభివృద్ధి, ప్రజల సమస్యలు, స్థానిక అవసరాలపై విస్తృతంగా చర్చించారు. మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. నగరంలోని ప్రజల సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి పరిష్కరించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. నగరాభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సహకారం, స్థానిక నాయకుల మద్దతు అవసరమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న మహానంద రెడ్డి, బాబు, వారి మిత్రబృందం రమేష్ గౌడ్ నాయకత్వానికి పూర్తి మద్దతును ప్రకటించారు. నగర ప్రజల అభివృద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి, పరిపాలనా సమస్యల పరిష్కారం కోసం కలిసి పనిచేస్తామని వారు తెలిపారు. అనంతపురం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం, ప్రజలకు సమస్యారహిత పరిపాలన అందించడంపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా అందరూ అభిప్రాయపడ్డారు. ఈ ఆత్మీయ సమావేశం స్థానిక నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసింది.

-అమ్మవారి ఆశీస్సులు పొందిన రమేష్ గౌడ్

నగరంలోని 4వ రోడ్డు నడిమివంక సమీపంలో ఉన్న శ్రీ గంగాభవాని దేవాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం నగర పాలక సంస్థ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించి, దివ్య ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో వడ్డే గోపాల్, వాసగిరి నాగరాయల్, కురవ భార్గవ్ తదితరులు మేయర్ అభ్యర్థితో కలిసి పాల్గొన్నారు. అందరూ అమ్మవారి ఎదుట ప్రత్యేక పూజలు చేసి, నగర ప్రజల సంక్షేమం, పార్టీ విజయం కోసం ప్రార్థనలు చేశారు. వైసీపీ మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో అనంతపురం నగర అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసే పరిపాలన అందించడమే తన లక్ష్యమని



ఆయన పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మేయర్ అభ్యర్థికి ఆత్మీయ సంతోషం తెలిపారు.

-వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌కు సీనియర్ నేతల ఆశీర్వాదం

అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ స్థానానికి వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రమేష్ గౌడ్ పార్టీ సీనియర్ నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎంపీపీ వీరారెడ్డి, మాజీ ఏపీఎసఐడీసీ రాష్ట్ర చైర్మన్ నల్లపరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సుబ్బారెడ్డిని కలిసి వారి ఆశీర్వాదాలు అడిగారు. ఈ సందర్భంగా రాబోయే మున్సిపల్ ఎన్నికల పరిస్థితి, పార్టీ బలోపేతం, విజయానికి అవసరమైన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. మేయర్ అభ్యర్థిగా తనకు అండగా నిలిచి, పార్టీ విజయానికి తోడ్పడాలని రమేష్ గౌడ్ వారిని విజ్ఞప్తి చేశారు. సీనియర్ నేతలు రమేష్ గౌడ్ అభ్యర్థిత్వానికి సానుకూలంగా స్పందించారు. అనంతపురం నగర అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అతను చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ, ఎన్నికల్లో పార్టీకి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రమేష్ గౌడ్ ఎంపికతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగిందని, అన్ని వర్గాల నాయకులు, కార్యకర్తలు ఏకమై పనిచేయాలని వారు అభిప్రాయపడ్డారు. అనంతపురం నగరంలోని 62 డివిజన్లలో పార్టీకి విజయం సాధించడమే లక్ష్యమని రమేష్ గౌడ్ తెలిపారు. నగర ప్రజల సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరించడం, అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించడమే తన లక్ష్యమని ఆయన వ్యక్తం చేశారు. అనంతపురం అభివృద్ధే లక్ష్యం, ప్రజాసేవే ధ్యేయం అని పేర్కొన్న రమేష్ గౌడ్, తమకు అండగా నిలిచి మేయర్‌గా గెలిపించాలని పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు.

-నవోదయ కాలనీలో 50 కుటుంబాలు వైసీపీలో చేరిక

నగరంలోని 27, 29 డివిజన్ల పరిధిలోని నవోదయ కాలనీకి చెందిన ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాయత్రి నేతృత్వంలో మొత్తం 50 కుటుంబాలు వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సమక్షంలో వారు పార్టీ కండువాలో చేరారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి చిట్లూరు రమేష్ గౌడ్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి తోపాటు పార్టీ నేతలు పాల్గొని కొత్తగా చేరిన వారిని స్వాగతించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు వైసీపీ విధానాలు, నాయకత్వం పట్ల నమ్మకంతో పార్టీలో చేరుతున్నారని అన్నారు. కొత్తగా చేరిన నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి తోడ్పడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాయత్రి మాట్లాడుతూ.. తమ కాలనీ ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం చేసిన సేవలు గుర్తుంచుకుని వారు పార్టీలో చేరుతున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మేయర్ అభ్యర్థి చిట్లూరు రమేష్ గౌడ్, పార్టీ నేతలు కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు అందజేసి ఘనంగా స్వాగతించారు

ఎన్నికల నిబంధనలపై రాజకీయ పార్టీలకు అవగాహన

-నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి: ఎన్నికల అధికారులు



వేంపల్లె అక్టోబరు 19 (కదిలించే వార్త):

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిబంధనలు, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు సోమవారం వేంపల్లె ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో) రాజకీయ పార్టీల ప్రతినిధులకు నామినేషన్ పత్రాల సమర్పణ, వాటిని నింపే విధానం, అవసరమైన పత్రాలు, ఎన్నికల నిబంధనలపై వివరించారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిబంధనల ప్రకారం ప్రక్రియను పూర్తి చేసే విధానాన్ని అధికారులు వివరించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని ఎన్నికల అధికారులు సూచించారు. నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా, సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు అధికారులకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ వి. నాగసుధ, వేంపల్లె ఎంపీడీవో, తహసీల్దార్‌తో పాటు ఇతర అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రమాదంలో గాయపడిన హోంగార్డు రాజేంద్రప్రసాద్‌కు తులసిరెడ్డి పరామర్శ



వేంపల్లె అక్టోబరు 19 (కదిలించే వార్త):

రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం వేంపల్లెలోని స్వగృహానికి చేరుకున్న హోంగార్డు కమతం రాజేంద్రప్రసాద్‌ను రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరేడ్డి తులసిరెడ్డి సోమ వారం పరామర్శించారు. చక్రాయపేట మండలానికి చెందిన హోంగార్డు రాజేంద్రప్రసాద్ మూడు రోజుల క్రితం కడప నగర సమీపంలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కుక్క అడ్డురావడంతో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో గాయపడిన ఆయన కడప ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం వేంపల్లెలోని తన నివాసానికి చేరుకున్నారు.ఈ విషయం తెలుసుకున్న తులసిరెడ్డితోపాటు పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, వేంపల్లె మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, వేముల మండల అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరిమిరెడ్డి అమర్నాథ్ రెడ్డి, వేమయ్య, బ్రదీనాథ్ రాఘవయ్య తదితరులు రాజేంద్రప్రసాద్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపికపై టీడీపీ కసరత్తు

-ఆశావహుల అభిప్రాయాల సేకరణ.. త్వరలో అభ్యర్థుల ప్రకటన





వేంపల్లె అక్టోబరు 19 (కదిలించే వార్త):

వేంపల్లె మండల పరిధిలో ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపికపై తెలుగుదేశం పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా టీడీపీ వేంపల్లె మండల పరిశీలకులు రఘునాథ రెడ్డి పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, అభ్యర్థుల ఎంపికపై వారి అభిప్రాయాలను సేకరించారు.మండల పరిధిలోని ఎంపీటీసీ స్థానాలకు పోటీ చేయాలనుకుంటున్న ఆశావహుల వివరాలను పరిశీలిస్తున్నట్లు రఘునాథ రెడ్డి తెలిపారు. ఒక్కో ఎంపీటీసీ స్థానానికి పలువురు ఆశావహులు పోటీలో ఉండటంతో అభ్యర్థుల ఎంపికపై ఆచితూచి నిర్ణయం తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.ఆశావహుల జాబితాను సమగ్రంగా పరిశీలించి, స్క్రూటినీ ప్రక్రియ పూర్తయిన అనంతరం అభ్యర్థులను ప్రకటిస్తామని వెల్లడించారు. పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని, తగిన అభ్యర్థులను ఎంపిక చేసి త్వరలోనే అధికారిక ప్రకటన విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దసరా శుభాకాంక్షలు

-చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా

-ఈ పండుగ గొప్ప స్ఫూర్తిని ఇస్తుందన్న సీఎం చంద్రబాబు

-తమ ప్రభుత్వం చేస్తున్న సంకల్పానికి జగన్మాత అనుగ్రహం లభించాలని ప్రార్థిస్తున్నట్లు వెల్లడి

కదిలించే వార్త 19 అక్టోబర్

రేపు (అక్టోబరు 20) విజయదశమి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ గొప్ప స్ఫూర్తిని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ల చేశారు. రైతన్నల శ్రమకు తగిన ఫలితం, మహిళలకు సాధికారత, యువతకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు తమ ప్రభుత్వం చేస్తున్న సంకల్పానికి జగన్మాత అనుగ్రహం లభించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. “ఆ కనకదుర్గమ్మ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి. ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అని చంద్రబాబు తన సందేశంలో పేర్కొన్నారు.

వైసీపీకి షాక్.. రాప్తాడు టీడీపీలోకి ముమ్మరంగా వలసలు


-ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో పలువురు చేరికలు

-ఎంపీటీసీ అభ్యర్థుల ఎంపికపై కొనసాగుతున్న కసరత్తు

-రాప్తాడు, అనంతపురం రూరల్ పరిధిలోని స్థానాలపై స్పష్టత

రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

రాప్తాడు నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల సమరానికి టీడీపీ సరికొత్త వ్యూహాలతో దూసుకుపోతోంది. కేవలం అభ్యర్థుల ఎంపికకే పరిమితం కాకుండా, వైసీపీకి గట్టి షాక్ ఇస్తూ ముందుకు సాగుతోంది. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో సోమవారం అభ్యర్థుల ఎంపికతో పాటు వైసీపీ నుంచి భారీ చేరికలు కూడా జరిగాయి. కనగానపల్లి మండలం ముక్తాపురం గ్రామంలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు గుజ్జల సురేష్, వినోద్ కుమార్, చిన్న నారాయణ, మధుసూదన్, భాస్కర్ లతో పాటు మరో 25మంది క్రియాశీలక కార్యకర్తలు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. స్థానిక వైకాపా నాయకుడు సుధాకర్, ముక్తాపురం పంచాయతీ తెలుగుదేశం నేతల సమక్షంలో తరలివచ్చిన వైసీపీ శ్రేణులకు ఎమ్మెల్యే పరిటాల సునీత పార్టీ కండువాలు కప్పి, సాదరంగా ఆహ్వానించారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. మరోవైపు అభ్యర్థుల ఎంపికలో భాగంగా ఇవాళ రాప్తాడు మండలంతో పాటు అనంతపురం రూరల్ లోని ఒక ప్రధాన క్లస్టర్ పరిధిలోని ఎంపీటీసీ స్థానాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. నియోజకవర్గం అంతటా ఏకపక్షంగా క్లీన్ స్వీప్ చేయడమే టార్గెట్‌గా ఈ సమీక్ష సాగింది. సామాజిక సమీకరణాలు, రిజర్వేషన్లతో పాటు స్థానికంగా ప్రజల్లో గట్టి పట్టున్న నాయకులను,



కార్యకర్తల మద్దతు ఉన్నవారినే బరిలోకి దించుతున్నట్లు ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. స్థానిక నాయకత్వం పూర్తి సమ్మతితోనే అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు.

మేయర్ పదవికి 29 నామినేషన్లు, 62 డివిజన్లకు 460 వచ్చిన నామినేషన్ల స్క్రూటినీ పూర్తి






























అనంతపురం, కార్పొరేషన్, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026కు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ 16-10-2026 నుండి 18-10-2026 వరకు నిర్వహించబడింది. అనంతరం దాఖలైన నామినేషన్ల స్క్రూటినీ (పరిశీలన) ప్రక్రియను నిర్వహించడం జరిగింది. ఈ ఎన్నికలలో భాగంగా అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో మేయర్ పదవికి 29 మంది అభ్యర్థుల నామినేషన్ల స్క్రూటినీ చేయడం జరిగింది. అదేవిధంగా, నగరపాలక సంస్థ పరిధిలోని 62 డివిజన్లకు సంబంధించి మొత్తం 460 నామినేషన్లు స్క్రూటినీ చేయడం జరిగింది. మేయర్ పదవికి పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు 1. బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) -- 1 2. భారతీయ జనతా పార్టీ (బీజేపీ) -- 4 3. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ -- 3 4. తెలుగుదేశం పార్టీ -- 1 5. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ --3 6. ఇతర పార్టీలు -- 4 (నవతరం పార్టీ -- 3, ఆమ్ ఆద్మీ పార్టీ -- 1) 7. స్వతంత్రులు -- 13 మొత్తం నామినేషన్లు : 29 62 డివిజన్లకు పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు 1. బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) -- 2 2. భారతీయ జనతా పార్టీ -- 14 3. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) -- 3 4. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) (సీపీఎం) -- 5 5. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ -- 3 6. తెలుగుదేశం పార్టీ -- 202 7. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ -- 173 8. జనసేన పార్టీ -- 26 9. స్వతంత్రులు -- 32 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు--2026లో భాగంగా మేయర్ పదవికి 29, అలాగే 62 డివిజన్లకు సంబంధించి 460 నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియ పూర్తయినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ జస్వంత్ రావు వెల్లడించారు. నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియను అనంతపురం జిల్లా స్థానిక సంస్థల జనరల్ అబ్జర్వర్ బి.స్మరణ్ రాజ్, ఐ.ఏ.ఎస్ పరిశీలించారు.



శత్రువుల గుండెల్లో భయం.. తాడిపత్రి గడ్డపై జెసి కిరీటం..!



తాడిపత్రి, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

చదరంగంలో పావులు కదిపినట్లు, ప్రత్యర్థులు ఎక్కడ ఎవరితో కలుస్తున్నారో... ఏ మూలన ఏ కుట్ర తెరవెనుక తయారవుతుందో ఆయనకు తెలియకుండా జరగదు. ఎందుకంటే రాజకీయ రణరంగంలో ఆయన కేవలం ఒక సైనికుడు కాదు, వ్యూహకర్త! ఒకవైపు ప్రత్యర్థులు తమ విజయానికి ప్రణాళికలు వేసుకుంటూ, సంబరాలకు సిద్ధమవుతుంటారు. కానీ, సరిగ్గా అదే సమయంలో... తెర వెనుక నుంచి జెసి వదిలే ఒక్కో రాజకీయ బాణం ఆ వ్యూహాలన్నింటినీ కుప్పకూలుస్తుంది. ''అసలు ఇదెలా సాధ్యం?'' అని అవతలి వాళ్ళు తలలు పట్టుకునేలా చేస్తుంది ఆయన మైండ్ గేమ్.ఎదురుదెబ్బలు తగిలినప్పుడే ఆయనలోని అసలుసిసలు సింహం బయటకు వస్తుంది. కష్టాలు చుట్టుముట్టినప్పుడు కుంగిపోవడం ఆయన నైజం కాదు; ఆ కష్టాలనే తనకు అనుకూలంగా మార్చుకుని, మళ్లీ గర్జించడం ఆయన రక్తంలోనే ఉంది. అందుకే అనంతపురం రాజకీయాల్లో ఆయన ముందు ఎంతటి దిగ్గజాలు నిలబడాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిందే! ఇది కేవలం రాజకీయ ప్రయాణం కాదు... నమ్మిన సిద్ధాంతం కోసం, ప్రజల కోసం నిరంతరం మంటలా మండుతూ, ఎవరికీ తలవంచని ఒక అసాధారణ పోరాట చరిత్ర!

జిల్లా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్



శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, అక్టోబర్ 19:

జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు. ఈ విజయదశమి మీ అందరి ఇళ్లలో వెలుగులు నింపి, అనుకున్న లక్ష్య సాధనలో విజయాలను ప్రాప్తింపజేయాలని కోరుకుంటున్నాను.'' చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి పండుగను మనం జరుపుకుంటామని, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, విజయాలను నింపాలని ఆకాంక్షించారు. శ్రీ కనకదుర్గమ్మ ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం మరియు సుఖసంతోషాలతో విలసిల్లాలని కోరుకున్నారు. పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పాలనా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని, ప్రజలందరి సహకారంతో జిల్లాను మరిన్ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తామని పేర్కొన్నారు.

పెద్దూరు లో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

-ఎన్ పి ఎస్ ఆర్ నెల్లూరు జిల్లా చేజర్ల మండలంలోని మాముడూరు గ్రామంలోని పెద్దూరులో విజయదశమి సందర్భంగా ధరణి సేవా సమితి ఆధ్వర్యంలో

-జే సన్స్ ఇండస్ట్రీస్ తమిళనాడు వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ సౌజన్యంతో 2000 లీటర్ల నూతన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది



నెల్లూరు, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు ప్రొఫెసర్ వై వి రామిరెడ్డి మాట్లాడుతూ ఈ వాటర్ ప్లాంట్ వలన గ్రామంలోని దాదాపు 800 కుటుంబాలు తాగునీటిని వినియోగించుకుంటారని ధరణి సేవా సమితి వారికి మరియు జే సన్స్ ఇండస్ట్రీస్ వారికి మాముడూరు గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ త్రాగునీటి వాటర్ ప్లాంట్ వలన వరిసర ప్రాంతాలైన నడింపల్లి, కొత్తపాలెం,తిప్ప మొదలైన ప్రాంతాల ప్రజలు కూడా త్రాగునీటి సమస్య లేకుండా వినియోగించుకుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధరణి సేవా సమితి మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి యల్లాల మంజుల, గ్రామ పెద్దలు మూరం రెడ్డి వేణుగోపాల్ రెడ్డి, ఈశ్వరయ్య, లంక గంగిరెడ్డి,బాలిరెడ్డి అశోక్ రెడ్డి,గోపాల్ రెడ్డి చాంద్ బాషా మొదలైన వారు పాల్గొన్నారు



వాసవి అమ్మవారి ఆశీర్వాదం పొందిన మేయర్ అభ్యర్థి సి.రమేష్












వాసవి అమ్మవారి ఆశీర్వాదం పొందిన మేయర్ అభ్యర్థి సి.రమేష్ గారు

నగరంలోని పాతూరు,కొత్తూరు అమ్మవారిశాలలలో అనంతపురం మేయర్ స్థానానికి వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సి.రమేష్ గారు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. దసరా నవరాత్రులు సందర్భంగా ఆయా ఆలయాలలో అమ్మవారిని దర్శించుకుని వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి కి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.కార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ నేతలు,ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. #YSRCP #YSJagan #RameshGowd #ATP #Elections #YSRCongressParty #ATPMayor

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

నగరంలోని పాతూరు,కొత్తూరు అమ్మవారిశాలలలో అనంతవురం మేయర్ స్థానానికి వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సి.రమేష్ ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. దసరా నవరాత్రులు సందర్భంగా ఆయా ఆలయాలలో అమ్మవారిని దర్శించుకుని వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారి కి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.కార్యక్రమంలో ఆయా ఆలయాల కమిటీ నేతలు,ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నగరంలో ప్రచార భేరి మోగించిన కూటమి




-48వ డివిజన్ నుంచి ప్రచారాన్ని ప్రారంభించిన మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

-కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా, మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్


-జగన్ పై విరుచుకపడ్డ..మంత్రి సత్యకుమార్

-అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కచ్చితంగా తెస్తామన్న దగ్గుపాటి

-వైసీపీ ఓటు వేసి మోసపోవద్దన్న అజేష్ యాదవ్

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

అనంతపురం నగరంలో కూటమి పార్టీల నాయకులు మున్సిపల్ ఎన్నికల ప్రచార భేరిని మోగించారు. బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్ తరుపున మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు ప్రచారాన్ని ప్రారంభించారు. ముందుగా48వ డివిజన్ లక్ష్మి నగర్ రామాలయంలో ప్రత్యేక పూజల తర్వాత ప్రచార పర్వం ప్రారంభమైంది. మంత్రి సత్యకుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, బిజెపి రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కావు రామచంద్రారెడ్డిలు సంయుక్తంగా ఇంటింటికీ తిరుగుతూ మేయర్ అభ్యర్థి అజేష్ యాదవ్, కార్పొరేటర్ అభ్యర్థి సంగీతలను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత వైఎస్ జగన్‌కు లేదని మంత్రి సత్యకుమార్ మండిపడ్డారు. గతంలో తాము చేసిన అరాచకాలను మర్చిపోయి, ఇప్పుడు కావాలనే కవ్వింపు చర్యలకు దిగుతూ రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో గెలవడం అసాధ్యమని తెలుసుకునే జగన్ గొడవలు సృష్టిస్తున్నారని, రాష్ట్రంలో గంజాయి బ్యాచ్‌లను తీసుకొచ్చింది ఆయనేనని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు ప్రశాంతతను, అభివృద్ధిని, ఉపాధిని కోరుకుంటున్నారని రాయలసీమలో సాగునీరు, తాగునీరు అందుతూ శాంతిభద్రతలు బాగుండడం చూసి ఓర్వలేకే జగన్ కుట్రలను చేస్తున్నారన్నారు. ఎన్నికల కమిషన్ కు, గవర్నర్ కు ఫిర్యాదులు చేసి మళ్లీ వారినే విమర్శిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ప్రైవేట్ గన్‌మెన్‌లను అనుమతించరనే కనీస అవగాహన లేకుండా ఈసీ, గవర్నర్‌లపై బురదజల్లుతున్నారని విమర్శించారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి లాంటి వారిని అంతమొందించేందుకు పంజాబ్ నుంచి కిరాయి ముఠాలను తెప్పించారని, మళ్లీ ఫ్యాక్షన్ కక్షలను రెచ్చగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. జగన్ తన ద్వంద్వ వైఖరిని విడనాడి ప్రజలకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రాజకీయంగా భూస్థాపితం కాక తప్పదని మంత్రి హెచ్చరించారు.



-అభవృద్ధిని చూసి ఓటెయ్యండి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

రాష్ట్రంలో ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన తర్వాత డబుల్ ఇంజన్ సర్కార్ వేగంగా దూసుకుపోతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. గత రెండున్నరేళ్లలో రూ.1300 కోట్లతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రూ.300 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల వంటి మౌలిక వసతులు కల్పించామని వివరించారు. 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న వనులను కూడా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్రాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఉండడం వల్లే రాష్ట్రానికి రూ.25 లక్షల కోట్ల పెట్టుబడులు, భారీగా ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు. రైజింగ్ రాయలసీమ' కింద హార్టికల్చర్‌ను ప్రోత్సహించామని, పుట్టపర్తికి యుద్ధ విమానాల పరిశ్రమను తీసుకొచ్చామని గుర్తుచేశారు. హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి కుప్పం, మడకశిర వరకు నీటిని తీసుకెళ్లామని చెప్పారు. నగరంలో గతంలో హామీ ఇచ్చిన విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పూర్తి చేయాలంటే కేంద్ర, రాష్ట్రాల నుంచి నిధులు సాధించగల బీజేపీ అభ్యర్థులైన అజేష్ ను గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

-గెలిచిన వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తెస్తాం.. అజేష్ యాదవ్

బీసీ, బడుగు, బలహీన వర్గానికి చెందిన సామాన్య మధ్యతరగతి యువకుడైన తనకు మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, సత్యకుమార్, మాధవ్‌లకు అజేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో యువతను రౌడీయిజం, గంజాయి, ఇసుక దందాల వైపు నడిపించి వారి జీవితాలను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వంలో యువతకు రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రాధాన్యత లభిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. గతంలో 'ఒక్క ఛాన్స్' అంటూ వచ్చి విధ్వంసం సృష్టించిన వారికి ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లకే పరిమితం చేశారని ఎద్దేవా చేశారు. గత ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో రూ.300 కోట్లతో ప్రమాదకరమైన బ్రిడ్జిని పునర్నిర్మించామని గుర్తుచేశారు. అనంతపురం నగరాన్ని వరిశు భ్రంగా మార్చడమే తన లక్ష్యమని, తాము అధికారంలోకి రాగానే ప్రాధాన్యత క్రమంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఓటర్లు పొరపాటు నిర్ణయం తీసుకుంటే మళ్లీ పాత అరాచక రోజులు వస్తాయని, కాబట్టి కూటమి అభ్యర్థులను గెలిపించాలని అజేష్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జ్ చేపల హరి, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ లు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా ఆయుధ పూజ

-పోలీసు ఆయుధగారం, మోటారు ట్రాన్సుపోర్ట్ విభాగాల్లో దుర్గామాత చిత్రపటం, ప్రతిమలకు జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు




అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, అక్టోబర్ 19 :

అనంతపురం జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఈరోజు ఘనంగా ఆయుధ పూజ జరిగింది. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో అత్యంత భక్తి శ్రద్ధలతో జిల్లా ప్రజలు మరియు జిల్లా ఉ రాష్ట్ర పోలీసులు సుఖఃశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS ప్రత్యేక పూజలు చేశారు. ఆనవాయితీ ప్రకారం పోలీసు ఆయుధాగారంలోని పోలీసులు దైనందిన విధుల్లో వినియోగించే అన్నిరకాల ఆయుధాలకు... మోటారు ట్రాన్సుపోర్ట్ విభాగంలోని వివిధ రకాల వాహనాలకు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకూడదంటూ ప్రార్థిస్తూ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడారు. దుర్గా మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలు, పోలీసులు... ఇలా అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవించాలని... జిల్లా పోలీసులకు తమ దైనందిన విధులు, సేవల్లో విజయాలు చేకూరాలన్నారు. ఆయు:రారోగ్యాలు, అభివృద్ధి జరగాలన్నారు. ప్రజలతో మమేకమై పోలీసుశాఖ ప్రతిష్ట పెంపొందేలా పోలీసు విధులు ఉండాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈకార్యక్రమాలలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, అనంతపురం రూరల్ సబ్ డివిజన్ ఏఎస్పీ శ్రీ అశ్విన్ మణిదీప్ IPS, డీఎస్పీలు కరుణాకరరావు, నీలకంఠేశ్వరరెడ్డి (ఏ.ఆర్) డిపిఓ ఏ.ఓ రవిరాంనాయక్ , సి.ఐ లు క్రాంతికుమార్ , వలుబాష, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్ , పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు త్రిలోకనాథ్ , ఆర్ఎస్ఐ జాఫర్ , లక్ష్మినారాయణ, ఆర్ఎస్ఐ బాబ్జాన్, తదితరులు పాల్గొన్నారు.ం


గాయత్రీ దేవి అలంకారంలో శ్రీశ్రీశ్రీ దుర్గా మాతాజీ

రాయచోటి కదిలించే వార్త

అక్టోబర్ 19:-

రామాపురం మండలంలోని నీలకం ఠరావు పేట గ్రామం దర్బార్ సాయి నగరంలో వెలసిన దుర్గామాతజి నవరాత్రి ఉత్సవాలు భాగంగా సోమవారం గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఈ ఉత్సవాల్లో వేద పండితులు అమ్మవారికి కలశ పూజా నైవేద్య కైంకర్యాలు నిర్వహించి విశేష అలంకారంతో భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. వచ్చిన భక్తాదులకు అమ్మవారి దర్శనంతో పాటు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్ర మాన్ని నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు సత్యమయ్య స్వామి శంకరయ్య స్వామిలు తెలియజేశారు నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి విశేషమైన అలంకరణలు, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అమ్మవారిని దర్శించుకుని కృపా కటాక్షం పొందాలని తెలియజేశారు





Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710